RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



13 ఏప్రిల్ 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ. 2.00 | సంపుటి:20 | సంచిక:269

## గొప్ప పర్యావరణ వేత్తను కోల్పోయాం : రేవంత్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12** పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య మృతిపట్ల ఏపీ, తెలంగాణ సీఎంలు, మంత్రులు, ఇతర నేతలుగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. పలు రంగాల ప్రముఖులు వనజీవి రామయ్య లేనిలోటు పూడ్చలేనిది అంటున్నారు. పర్యావరణం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటున్నారు.పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం తీవ్రగ్భ్రాంతి కలిగించిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మొక్కలు నాటి వనజీవినే? తన ఇంటిపేరుగా మార్చుకున్న గొప్ప పర్యావరణ హితుడు రామయ్య అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి వార్త తెలిసి ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారానికి లోనయ్యారు. ఒక వ్యక్తిగా ఉండి... పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య కృషి స్ఫూర్తిదాయకం అన్నారు. నేటి తరానికి రామయ్య ఆదర్శప్రాయుడు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికారు..

వనజీవి రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటు అని, తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయిందని వనజీవి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః " అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు.ప్రపంచ పర్యావరణ కోసం సాగిన మానవ కృషిలో వనజీవి గా వారు చేసిన త్యాగం అసమాన్యమైనదని అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణ కు హరిత హారం... ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావనీ కేసీఆర్ పునరుద్ఘాటించారు.పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని కేసీఆర్ స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. రామయ్య కుటుంబ సభ్యులకు, అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కోటి మొక్కల ప్రదాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన**




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజాబలం)** ఖమ్మం కోటి మొక్కల ప్రదాత.... పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన భార్య జానమ్మకు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## బిజెపిలో చిలుక జ్యోతిష్యులు ఎక్కువయ్యారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక చేయడానికి చేతగాని మీరు ముఖ్యమంత్రి మార్పు గురించి చెబుతున్నారా...? అని బిజెపిని ఉద్దేశించి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బిజెపి పార్టీలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా ఏఐసీసీ ఆఫీసు గోడకు చెవులు పెట్టి వింటున్నారని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ బిజెపిలో చిలుక జ్యోతిష్యులు ఎక్కువయ్యారని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిని మారుస్తున్నారంటూ నోటికి వచ్చినట్లు వాగుతున్నారని, పార్టీ అధ్యక్ష పదవి సంపాదించడం కోసం ఇలా మాట్లాడుతున్నారని అన్నారు.

తెలంగాణ బిజెపిలోని లుకలుకలు ఎమ్మెల్యే రాజాసింగ్ రోజు బయటపెడుతూనే ఉన్నాడ ని, ముందు వాటి గురించి ఆలోచించుకోవాలని ఆదిశ్రీనివాస్ వ్యాఖ్యానించారు. సంచలనం కోసం ధర్మపురి అరవింద్ చిలుక జ్యోతిష్యం చెబుతున్నారని, అయినా వసూళ్లు చేయాల్సిన కర్మ తమకు పట్టలేదు అన్నారు. దేశంలో వసూళ్ల పార్టీ ఏదో ఎన్నికల సంఘం లెక్కలు చెబుతూనే ఉన్నాయి అన్నారు. 8000 మంది కార్పొరేట్ వ్యక్తుల నుంచి ఏకంగా రూపాయలు 2,243 కోట్ల విరాళాలు బిజెపికి వచ్చి పడ్డాయని, మీరు వసూళ్లు చేయకపోతే ఇన్ని డబ్బులు ఎలా వచ్చాయో ధర్మపురి అరవింద్ చెప్పాలన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పేపర్ పులి అని అరవింద్ అంటున్నాడని, అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోయిన కేసీఆర్, కిషన్ రెడ్డిలని అడుగు రేవంత్ రెడ్డి అంటే ఏమిటో తెలుస్తుంది అన్నారు. ప్రధాని అయిన 11 సంవత్సరాల లో కనీసం ఒక్క ప్రెస్ మీట్ కూడా పెట్టలేకపోయినా నరేంద్ర మోడీ పులి నా, లేక పిల్లిన..? అని ఆయన ప్రశ్నించారు. పరిపాలన గురించి మాకు నీ పాఠాలు అవసరం లేదని, మీ దగ్గర నేర్చుకోవాల్సిన కర్మ కాంగ్రెస్ పార్టీకి పట్టలేదని గుర్తించండి అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## పాతబస్తిలో హనుమాన్ జయంతి ర్యాలీ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ పాతబస్తీ హనుమాన్ జయంతి సందర్భంగా గౌలిపుర డివిజన్ లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ జోన్ డిసిపి స్నేహమేహర హాజరై ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీలో నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు. యువకులు కాషాయం జెండాలతో జైశ్రీరామ్. జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ కన్నుల పండుగగా బైక్ ర్యాలీ ముందుకు సాగింది. ఈ బైక్ ర్యాలీ సందర్భంగా పాతబస్తీలోని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా సౌత్ జోన్ డిసిపి స్నేహ మేహర నేతృత్వంలో అడుగడుగున సీసీ కెమెరాలతో బైక్ ర్యాలీ కదలికలను పరిశీలిస్తూ భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎండి జావిద్ .ఛత్రినాక ఏసిపి సి.హెచ్ .చంద్రశేఖర్. ఛత్రినాక సీఐ. నాగేంద్ర ప్రసాద్ వర్మ. మొగల్ పుర సీఐ. సి శ్రీను తో పాటు డిఐలు మరియు ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

**నజీవి మరణం రాష్ట్రానికే కాదు దేశానికే లోటు**

**మరణ వార్త సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను**

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు**



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాబలం

13 ఏప్రిల్ 2025 ఆదివారం


## మతోన్మాదానికి అంబేద్కర్ ఓ సవాల్

స్వాతంత్ర్య భారతదేశం అంబేద్కర్ 134వ జయంతి జరుపుకోవటానికి సిద్ధమవుతున్న సందర్భంలో ఒక పక్కపార్లమెంట్ సాక్షిగా జరిగిన ఘోర అవమానం.మరోపక్క ఆయన ఎన్నడూ లేనంత ఎత్తుకు ఎదిగినట్లు కనిపి స్తున్నది.అనేకముఖ్య ఘట్టాల్లో, ఉద్యమాల్లో నవభారత నిర్మాణం, ప్రజాస్వామ్యం, సామాజిక రుగ్మతలు లేని దేశం కోసం అంబేద్కర్ కృషి చేశారు. ఆయన జీవితానుభవంలో గుర్తించిన సామాజిక సమస్యలు, ఉద్యమాలు, అధ్యయనం, ఆలోచనలను ప్రయోగాత్మకంగా పరిశీలించాలి. భారత సమాజం గురించి ఆయన లోతుగా పరిశీలన చేసి లేవనెత్తిన అనేక ప్రశ్నలు నేటికీ సజీవంగా నిలిచి ఉండటం,ఆయన కృషిని,ప్రాధాన్యతని నేటికీ గుర్తు చేస్తున్నాయి.1871 ఏప్రిల్ 14వ తేదీన మధ్య భారతదేశంలో మౌ అనే ప్రాంతంలో, మత భావాలను విశ్వసించే,పేద మెహర్ కుటుంబంలో భీమ్ రావ్ అంబేద్కర్ జన్మించారు.పాఠశాల విద్యాభ్యాసం సతారాలోను, కళాశాల విద్యాభ్యాసం ముంబైలోను పూర్తిచేసిన అంబేద్కర్ 1913-17లో కొద్దికాలం పాటు బరోడా మహారాజు దగ్గర సేవలందించారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కొలంబియా విశ్వవిద్యాలయంలో, గ్రేస్ ఇన్ బాక్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించిన ఈ నవయువకుడు ఆనాటి సమకాలీన రాజకీయ నాయకుల్లో చాలా మందికి లేనటువంటి, అమోఘమైన పాండిత్యాన్ని సంపాదించారు. సామాజిక అడ్డంకులు ముఖ్యంగా పక్షపాత వైఖరి, సామాజిక అణచివేతలు, కులపీడనలు వంటివి ఎదుర్కొని ఈ ఘనత సాధించారు. 1920లలో తొలినాళ్లకే అంబేద్కర్ ఎం.ఎ, పిహెచ్‌డి అర్థశాస్త్రంలో ఎమ్మెస్సీ,డి.ఎస్.సి, బారిస్టర్ ఎట్ లా పూర్తి చేశారు.తనకి ముప్పై ఏండ్లొచ్చేసరికే ప్రముఖ విద్యావేత్తలు, అధ్యయనకారులు తమ జీవితకాలంలో సాధించలేనన్ని నిజ జీవితఅనుభవాలను అంబేద్కర్ గడించారు. నాలుగు దశాబ్దాల తన ప్రజాజీవితంలో అనేక వివాదాస్పద అంశాలలోనూ, అధిగమించటానికి వీలు లేనటువంటి సామాజిక అంధకారంలో నుంచి వెలుతురులా ఉద్భవించారు. అలెగ్జాండర్ గోల్డెన్‌వైసర్ 1916మే నెలలో సామాజిక శాస్త్రాలపై సెమినార్ జరిపినప్పుడు, మొట్టమొదటి సారిగా అంబేద్కర్ భారతదేశంలో కులాల తీరు తెన్నులు, పుట్టుక, అభివృద్ధి అనే అంశంపై చాలా అద్భుతమైన పత్రాన్ని అందించారు. పారదర్శకత, నిజాయితీ, పట్టుదల వంటి అపూర్వగుణాలు కలిగిన ఉదారవాది డా.అంబేద్కర్. తాత్వికంగా మొదట ఆదర్శవాదం వైపు మొగ్గినప్పటికీ, అంతిమంగా బుద్ధుని సిద్ధాంతం వైపు ఆకర్షితుడయ్యారు. మార్క్సిజం పుస్తకాలను కూడా చాలా లోతుగా అధ్యయనం చేశారు. 1950లో ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లు తెచ్చినప్పుడు, అదే జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా అంబేద్కర్‌ను దెబ్బతీశారు. అంబేద్కర్ జీవించినంత కాలం, ఆయన ప్రత్యర్థులు, విమర్శకులు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, ఆయన్ను ఆ యుగంలోని వ్యూహాత్మక లక్ష్యాన్ని గుర్తించలేని వ్యక్తిగా పదేపదే అభివర్ణించేవారు.ఆ ప్రచారం బాగా ప్రాచుర్యం పొంది, ఆఖరికి మీడియా కూడా ఆయన్ను ఒక రెండో తరగతి దేశనాయకుడిగా,షెడ్యూల్డ్ కులాలకే పరిమితమైన నాయకుడిగా చిత్రీకరించింది. వస్తుగతంగా చూస్తే ఆయనంత ఉన్నత వ్యక్తి, సాహసోపేతమైన దేశ నాయకులు చాలా తక్కువమంది ఉన్నారన్నది సుస్పష్టం.కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడిచిన స్వాతంత్ర్య పోరాటంలో దీనికి తగినంత ప్రాధాన్యత ఇవ్వబడలేదు. దేశ రాజకీయ దృక్పథంలో ఎప్పుడూ నికరంగా కేంద్ర స్థానం వహిస్తూ, తీవ్రవాద శైలితో, సామాజిక అంశాల్లో ఎటువంటి సర్దుబాటు ధోరణి ప్రదర్శించకుండా ఎన్నో ఉద్య మాలకు నాయకత్వం వహించారు అంబేద్కర్. సమాజంలోని అసమానతలు, మతాల్లో ఇమిడి ఉన్న అణచివేత ధోరణులు, సాంప్రదాయ వారసత్వాలు, మెజారిటీ సమాజం రుద్దిన విలువలను గమనించారు. అంబేద్కర్ రాజ్యాంగసభలో,రాజ్యాంగ ముసాయిదా రూపకల్పన కమిటీకి అధ్యక్షత వహించి,ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో కొంతకాలం ఉన్నప్పటికీ, భారత రాజకీయాల్లో కాంగ్రెసేతర, కాంగ్రెస్ వ్యతిరేక భావధారకు ఆయన్నే మనం ఆద్యుడిగా పరిగణించాలి.కానీ వాటికి భిన్నంగా హిందూ మితవాదం బాగా పైచేయి సాధించి,మెజారిటీ మతమౌఢ్యం, సామాజిక అభివృద్ధి నిరోధకత్వాలు సాగిస్తున్న రాజకీయ,సిద్ధాంత ఎదురుదాడి ప్రస్తుత దేశపరిస్థితికి అద్దం పడుతున్నాయి. అంబేద్కర్ వారసత్వాన్ని సొంతం చేసుకోవడానికి హిందూత్వవాదులు చరిత్రసారాన్ని వక్రీకరించి మరీ ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో కులవ్యవస్థపైనా,చాతుర్వర్ణ, సనాతన ధర్మాల పైనా ప్రతిఒక్కరూ పోరాడాలి. అంటరానితనాన్ని మార్పు లేకుండా యధాతథంగా నిలిపి ఉంచే సామాజిక దొంతరలపైనా హిందూ ధర్మశాస్త్రాల ఆధిపత్యం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై నేడు ఉద్యమించాలి. ప్లాటో రిపబ్లిక్ ఏ కారణం వల్ల వైఫల్యాన్ని ఎదుర్కొందో,సరిగ్గా అదే కారణం మూలంగానే చాతుర్వర్ణ వ్యవస్థ కూడా తప్పని సామాజిక తిరుగుబాటుదారుడైన,ఈ పీడిత వర్గ మేధావి హెచ్చరించారు.

ఈ దుర్మార్గ వ్యవస్థ మూలంగా హిందువుల్లో దిగువ వర్గాలు ప్రత్యక్షంగా కార్యాచరణలోకి దిగకుండా పూర్తిగా నిస్సహాయులుగా చేయబడ్డారని అంబేద్కర్ వేలెత్తి చూపి ఇంతకంటే నీచమైన సామాజిక వ్యవస్థ మరొకటి రాబోదని హెచ్చరించారు.ఈ వ్యవస్థ ప్రజలను పరస్పర సహాయ కార్యకలాపాలు చేయనివ్వకుండా కుంటుపరిచి,వారిని నిస్సహా యులుగా,చచ్చుబడిన వారిలా చేస్తుందని తెలిపారు.ఆయన సామాజిక, ఆర్థిక,ప్రజాస్వామ్యం కోసం ఉద్యమిస్తూనే ఈ వ్యవస్థ రాజకీయ రంగంలో కలగజేసే ప్రభావాలపై దృష్టి సారించి అవిరళమైన కృషి చేశారు. ధర్మశాస్త్రాలపై ఉన్న విశ్వాసాన్ని సర్వనాశనం చేయడం,వాటి పునాదిగా గల కులపరమైన నిరంకుశత్వాన్ని నాశనం చేయడమే దీనికి వాస్తవ పరిష్కారమని అంబేద్కర్ భావించారు.ఇటువంటి విషయాల్లో గాంధీ అర్ధ శతాబ్దానికి ముందే 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హిందూ మతానికి ఓసవాల్' అని ప్రకటించాడంటే అందులో ఆశ్చర్యమేమీలేదు. నిజంగానే ఆయన ఈనాటికీ ఒక సవాల్ గానే నిలిచి ఉన్నారు.అందువల్లనే హిందూత్వ వాదులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూటమికి చెందిన కొన్ని శక్తులు నేడు ఆయనను నిర్లక్ష్యం చేయలేని స్థితిలో ఉన్నాయి. సామాజిక పురోగతిని నిరోధించటానికి పూనుకున్న వారిని వ్యతిరేకిస్తూ, సామాజిక ఛాందసవాదం, అవకాశవాద రాజకీయాలపై యుద్ధాలు సాగిస్తూ 1940 దశకం చివరిలో, 1950 దశకం తొలిలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టే ప్రయత్నాలకు నాయకత్వం వహించారు.కానీ ఛాందసవాద శక్తులు ఆయన ప్రయత్నానికి వెన్నుపోటు పొడిచాయి. వారసత్వం, వంశపారంపర్య పాలననూ,ఏక పార్టీ వ్యవస్థను ఆయన ద్వేషించారు.ఒకే పార్టీ ప్రజామోదమైన ప్రభుత్వాన్ని నడపటం అంటే,నిరంకుశత్వం తెరవెనుక నుండి పాలన సాగించే ఒక రూపంగా ప్రజాస్వామ్యం తయారవ్వడాన్ని అనుమతించడమే అనేది అంబేద్కర్ ప్రముఖ సూత్రీకరణల్లో ఒకటి.నిరంకుశత్వం ఎన్నికయినదయినప్పటికీ, అది నిరంకుశత్వం కాకమానదు. నిరంకుశత్వం కూలదోయబడే అవకాశం ఉండటం,దాన్ని తోక ముడిచేటట్లు చేయగల అవకాశం ఉండటం,దాని ప్రత్యర్థి పార్టీ దాని స్థానంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉండటమే నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిజమైన గ్యారంటీ అని అంబేద్కర్ హెచ్చరించారు. ఏకపార్టీ పాలన ప్రాతిపదికన గానీ,లేదా నిద్రపోయే హక్కులని నిద్రపోనీ అనే సామాజికతత్వ ప్రాతిపదికతో ఉండే రాజకీయ సుస్థిరత గానీ అంబేద్కర్‌కు గిట్టని విషయాలు. అంబేద్కర్ దూరదృష్టితో వెలిబుచ్చిన రాజకీయ భావాల్లో రెండు నేటి కాలానికి కూడా వర్తిస్తాయి.వాటిలో మొదటిది రాజకీయ స్వేచ్ఛలను ఒక గొప్ప వ్యక్తి పాదాల కింద ఉండనివ్వకండని,రెండోది రాజకీయాలలో భక్తి లేదా వీరాధన ఉంటే అది అధోపతనానికి దారి అని చెప్పారు.అందుకే రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్ది,వైరుధ్యాలను పరిష్కరించాలని లేకపోతే అవి ప్రజాస్వామ్య పునాదుల్ని నాశనం చేస్తాయని అంబేద్కర్ ఆనాడే హెచ్చరించారు.కాబట్టి నేడు ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాలను అధిగమించేందుకు పోరాడటమే ఆయనకు నేడు మనమిచ్చే నిజమైన నివాళి.

## ప్రజల మనిషి శ్రీపాదరావు

దుద్దిళ్ళ శ్రీపాదరావు (మార్చి 2, 1935 - ఏప్రిల్ 13, 1999) సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసనసభ స్పీకరుగా పని చేశారు. 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాథమిక విద్య





ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్‌లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటీ చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకో బడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించ గలుగుతారా? అనే అంశం పై స్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజక వర్గం నుండి పోటిగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు పి. సి.సి. సభ్యునిగా స్థానం కల్పించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదవికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు.

విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయకుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి కనుక ప్రభుత్వ విధి - విధానాలపై అసెంబ్లీలో చురుకైన పాత్ర పోషించి, ఆ పదివికే వన్నె తెచ్చారని ఎంతో రాజకీయ విశ్లేషకులు కితాబిచ్చారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది.1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంతటా విషాద ఛాయలు అలుము కున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్య లోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?"అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ పై విమర్శలు వెల్లు వెత్తాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాదరావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సభ్యుడు సంతోష్, శ్రీపాదరావును హతమార్చడం నక్సల్స్ చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు. ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పును ఒప్పుకునారు.

## మౌలిక వసతుల అభివృద్ధికి కృషి

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు

### సింఫోనీ కాలనీ కార్యాలయాన్ని ఎం ఎల్ ఏ తో కలిసి ప్రారంభించిన ఎంపీ





**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగనున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.శనివారం సాయంత్రం పటాన్చెరు లోని సింఫోనీ పార్క్ హోమ్స్ లో నూతనంగా నిర్మించిన అసోసియేషన్ భవనాన్ని స్థానిక ఎమ్మెలే గూడెం మహిపాల్ రెడ్డి,కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సింఫోనీలో వివాదంలో ఉన్న కమ్యూనిటీ స్థలాన్ని పరిరక్షించి అక్కడ క్లబ్ హౌస్ తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఎమ్మెల్ఏ తో కలిసి కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.ఇప్పటికే బిల్డర్ తో పాటు మరికొంత మందిని పిలిచి చర్చించడం జరిగిందని తెలిపారు.సాధ్యమైనంత త్వరగా వివాదం పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.స్థానిక ఎమ్మెల్ ఏ అన్నిరకాల బలంగా ఉన్నాడని,లక్ష్మీపుత్రుడని పేర్కొంటూ ఆయనతో కలిసి సింఫోనీ సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి సహకరిస్థా మని పునరుద్ఘటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ దేవానంద్,అమీన్పూర్ కౌన్సిలర్లు ఎడ్ల రమేష్ ,బోయిని బాలరాజ్,కాలనీ అధ్యక్షుడు పిల్లి వెంకట సత్తిరాజు,ప్రధాన కార్యదర్శి కుమార్,నాయకులు కాసాల సుధాకర్,లక్ష్మణ్ గుప్తా,రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3,50,000/- గుడికి విరాళం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి పాత బజార్ 4వ వార్డులో శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమలేశ్వర స్వామి గుడి విగ్రహ ప్రతిష్టకు 3,50,000/- రూపాయలు విరాళం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అందజేసారు.. గుడి విగ్ర ప్రతిష్టకు అడిగిన వెంటనే సొంత డబ్బులతో పార్టీలకు అతీతంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి విరాళం అందజేయడం జరిగింది. వనపర్తి నియోజకవర్గంలో ఎంతో మంది నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన చేసిన వారు ఉన్నారు కానీ ఇలాంటి నాయకుడిని ఇప్పటివరకు చూడలేదని పట్టణవాసులు చెప్పడం ఎమ్మెల్యే మేఘారెడ్డి దాతృత్వ గుణానికి నిదర్శనం.

# దమనకాండకు పరాకాష్ఠ

1919, ఏప్రిల్ 13... భారతదేశ చరిత్రలో దుర్దినం. బ్రిటీష్ పాలకుల దమనకాండకు పరాకాష్టగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటీష్ పాలకుల కిరాతక్ చర్యలు వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన నేపద్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం. పంజాబ్, బెంగాల్‌లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్‌లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటీష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు.రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుస రించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశ మైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశమైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించ డాన్ని, వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సార్వజనీన సమావేశం. వివిధ విభాగాలకు చెందిన 90 మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ), వారితో బాటు రెండు ఆయుధా లతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేకపోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశ మైన నిరాయుధులైన స్త్రీ, పురుష లు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ నాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసిఉన్నాయి. కాల్పుల కారణంగా వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణిం చారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నం పైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడినవారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు.తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరుపవలసి వచ్చింది. డయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రాములో "నీ చర్య సరైనదే. దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్ధిస్తున్నాడు" అని వ్రాసి ఉంది. ఈ ఉదంతంపై విచారణ జరప డానికి 1919లో "హంటర్ కమిషన్" ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ – తనకు ఆ మీటింగ్ గురించి 12:40కి తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నమూ చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు గనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్ళాననీ – చెప్పాడు. "బహుశా కాల్పులు జరుపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వాళ్ళంతా మళ్ళీ తిరిగివచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడిన య్యుండేవాడిని." హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు. అంతే గాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్ళగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్ళడం కుదరలేదని చెప్పాడు. జనం చెల్లా చెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్దిపాటి కాల్పులవల్ల ప్రయోజనం లేదని, జనం అంతా వెళ్ళిపోయేదాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించడం తన బాధ్యత కాదు గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని, ఆసుపత్రులు తెరచి ఉన్నందున వారే వెళ్ళవచ్చునని కూడా అన్నాడు. భారతదేశంలో దీనికి ప్రతిగా తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమ య్యాయి. పంజాబ్ లో జరుగు తున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యం పోసింది. 1920 లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణో ద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవ కారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తమ్మీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది.

# విలువల కోసం పాటుపడిన ధీరుడు

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి, తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్దమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలోనూ ప్రదర్శింపక భారత దేశచరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పొందిన మానవతావాది బి.పి.మండల్‌గా ప్రసిద్దులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా, బీహార్ ముఖ్యమంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్‌గా, పదవి లేవైనా, లక్ష్య సిద్దికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినా రాయన. ధనిక జమీందారీ కుటుంబంలో జన్మించినా, వెనక బడిన వర్గాల అభ్యున్నతికై రాజీలేని సిద్ధాంత పరపోరాటాలు చేసి, బీసీల బాంధవునిగా చిరస్థాయిగా నిలిచిపోయారు మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లోని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుం బంలో జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను, దర్భాంగాలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలిపెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్‌కు, 1945 – 51 మధ్య మాధేపురాలో జీతం లేకుండా స్వచ్చందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు. జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్‌లోని కుర్మీలనే బీసీలపై రాజపుత్రుల దాడిని నిరసించి, తమ నియోజకవర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనారిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి మాటాడాలని మండల్ భావించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని సిఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించ డానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకేపరిమితంగా ఉన్న పార్టీకి 1967లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపించడంలో వెనకాడలేదు. కమిషన్ నివేదికను బయటపెట్టరాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడితో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వా సం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు."ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞప్తులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని" స్పష్టం చేసిన ధీశాలి, నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణ గారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది స్థాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారు. 1977లో జనతా పార్టీ పక్షాన లోకసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు. ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు.ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా, సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వర్గాల సమానత్వాన్ని ఆయన స్వప్న సాకారానికి అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యామూలాలను కనుగొని, బీసీ కులాలవారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పిం చాలని కృషి చేశారు. 1979 జనవరి 1 న నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా, మండల్ చైర్మన్‌గా, 1980 డిసెం బర్ 31న నివేదిక అందజేశారు. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరాదనే సుప్రీం ఆదేశాలను అనుసరించి, ఎస్సీ, ఎస్టీలతో కలిపి 49 శాతం ఉండేలా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక పో గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది. 1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు. భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భారతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలలో మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపురానిది, చారిత్రకమైనది. మండల్ వర్ధంతి సందర్భంగా వెనకబడినవర్గాల మార్గదర్శకులైన మండల్‌కు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.

# బెజవాడ మెట్రో ముందడుగు

విజయవాడ, ఏప్రిల్ 12, విజయవాడ వాసులకు ఎప్పటి నుంచో కలగా ఉంటున్న మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడుతోంది. భూసేకరణ చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టారు. గన్నవరం, పెనమలూరు అధికారులు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఆ నగరం పూర్తి అయితే దాని ప్రభావం విజయవాడపై పడనుంది. ఇక్కడ ట్రాఫిక్ రద్దీ పెరిగిపోనుంది. అందుకే ముందు జాగ్రత్తగా అక్కడ మెట్రో ప్రతిపాదన తీసుకొచ్చింది ప్రభుత్వం. ఇప్పటికే దీనికి కేంద్రం కూడా ఓకే చెప్పింది. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు మెట్రో నడిచే ప్రాంతాల్లో భూసేకరణకు చర్యలు చేపడుతున్నారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అధికారు పర్యటించారు. గన్నవరం, కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులతో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ.రంగారావు విజిట్ చేశారు. బస్టాండ్, హెచ్‌సీఎల్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో మెట్రోను నిర్మించనున్నారు. దీనికి అవసరమైన భూసేకరణపై అధికారులు దృష్టి పెట్టారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టును మొదటి దశలో రెండు కారిడార్‌లతో పూర్తి చేయానున్నారు. మొదటి కారిడార్‌ను 26 కిలోమీటర్లు పూర్తి చేస్తారు. ఇది పీఎన్‌బీఎస్(పండింట్ నెహ్రూ బస్‌స్టేషన్) నుంచి గన్నవరం వరకు ఉండబోతోంది. రెండోది పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.4 కిలోమీటర్లు. మొత్తం 38.4 కిలోమీటర్ల మెట్రోప్రాజెక్టును 34 స్టేషన్లతో ఏర్పాటు చేయనున్నారు. రెండో దశలో 27.75 కిలోమీటర్లు విస్తరించనున్నారు. మొత్తంంగా రెండు దశలు కలుపుకుంటే 66.15 నిడివితో విజయవాడ మెట్రోను పూర్తి చేయనున్నారు. మొదటి దశలో 11వేల 9 కోట్లు ఖర్చు చేసేందుకు అంచనాలు సిద్ధమయ్యాయి. ఈ దశలో భూసేకరణ 1152 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం 91 ఎకరాలు సేకరించాలనే ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి పంపించారు. దీన్ని వేగవంతం చేసేందుకు అధికారులు ఇప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 11.71 ఎకరాలు సేకరించనున్నారు. ఈ భూముల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన భూమలు కూడా ఉన్నాయి. రైల్వే శాఖకు చెందిన భూమి ఎకరాకుపైగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూమి దాదాపు ఐదు ఎకరాల వరకు ఉంది. మిగతా 75 ఎకరాలకుపైగా భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించాల్సి ఉంది. ఈ మెట్రో ప్రాజెక్టు పూర్తి అయితే విజయవాడ రూపురేఖలు మారిపోతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకే దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్రంతో చర్చించి డీపీఆర్‌ను ఒప్పించుకుంది. ఇప్పుడు భూసేకరణకు సంబంధించిన అడ్డంకులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మెట్రో ప్రాజెక్టును చాలా భిన్నంగా నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైవే గుండా నిర్మిస్తున్నందున వాహనాలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోనున్నారు. అందుకే దీన్ని డబుల్ లేయర్ మెట్రో నిర్మించనున్నారు. ఫ్లైఓవర్ మీదుగా మెట్రో ట్రాక్ వేస్తారు. రామవరప్పాడు వద్ద ఒక ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై మరో ఫ్లై ఓవర్ ఉంటుంది. దానిపై మెట్రో లైన్ వస్తుంది. భిన్నంగా ఉండే ఈ మెట్రోతోపాటు విశాఖలో నిర్మించనున్న మెట్రో కోసం కేంద్రం నుంచి భారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం కోరింది. ఈ రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టుల కోసం 42,362 కోట్లు ఇవ్వాలని రిక్వస్ట్ పెట్టుకుంది.

# కర్మన్ ఘాట్ ఆలయంలో ఎమ్మెల్సీ కవిత పూజలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు.పూజ అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎమ్మెల్సీ కవిత మాట్టలాడుతూ రాష్ట్ర ప్రజలకు హనుమాన్ జయంతి శు భాకాంక్షలు. తెలంగాణ ప్రజలందరికీ హనుమంతుడి అనుగ్రహం లభించాలి.హనుమంతుని దయతో ప్రతి ఒక్కరి జీవితాలు విజ్ఞానంతో నిండి ఉండాలి. ప్రతి ఒక్కరిలో భక్తి భావం ఉండాలి. హనుమంతుడి కృప ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# పాపం...గోరంట్ల

## మీడియా ముందు ముసుగేసి

అనంతపురం, ఏప్రిల్ 12,పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడుతూ, పోలీసులపై జులుం ప్రదర్శించి వారి విధులకు ఆటంకం కలిగించిన గోరంట్ల.మాధవ్ తో పాటు ఆయన ఐదుగురు అనుచరులను అరెస్ట్ చేశామని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ప్రకటించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అనే నిందితుడిని అరెస్టు చేసి గుంటూరుకు తరలిస్తుండగా తన అనుచరులతో పోలీస్ వాహనాన్ని అనుసరించారు గోరంట్ల మాధవ్. కారు ఆపి మరీ పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని ఎస్పీ తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీసులు గోరంట్ల మాధవ్, అతని అనుచరుల బారి నుండి నిందితుడిని రక్షించి గుంటూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొస్తుండగా మరలా గోరంట్ల మాధ వ్అతని అనుచరులు పోలీస్ వాహనాన్నితమ వాహనాలతో వెంబడిస్తూ నిందితుడిని , పోలీసులను భయబ్రాంతులకు గురి చేశారని ఎస్పీ తెలిపారు. పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడటం, పోలీస్ విధులకు ఆటంకం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణించి భవిష్యత్తులో ఎవరూ కూడా ఇటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడకుండా ఉండాలని గోరంట్ల.మాధవ్ మరియు అతని అనుచరులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చట్ట వ్యతిరేక బృందాన్ని పోగుచేయడం. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి గురించి అసభ్యకరంగా , వ్యక్తిగత దూషణలకు పాల్పడటం వంటి పలు ఘటనలకు సంబంధించి గోరంట్ల మాధవ్ పై కేసులు నమోదై ఉన్నాయన్నారు. అలాగే ఒక పోక్సో కేసుతో పాటు 04 ఇతర కేసులు కూడా నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. గోరంట్ల మాధవ్ మాజీ సీఐ . ఎంతో మంది నిందితుల్ని, నేరస్తుల్ని అలా మీడియా ముందు నిలబెట్టి ఉంటారు..ఇప్పుడు ఆయనే అలా నిలబడాల్సి వచ్చింది. మీడియా ముందు ఆయనను ప్రవేశ పెట్టేందుకు తీసుకు వచ్చే సమయంలో.. ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాము మాజీ పోలీసు అధికారినని..మాజీ ఎంపీనని.. మీడియా ముందు ఎలా నిలబెడతారని ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న ఆయనకు ముసుగేసి మీడియా ముందు ప్రవేశ పెట్టి.. ఆ తర్వాత కోర్టుకు తరలించారు. మాజీ ఎంపీగా ఉన్న ఆయన దుందుడుకుగా మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూంటారు. మామూలుగా అయితే ఆయన అరెస్టు అయ్యే వారు కాదు. అరెస్టు చేస్తారని తెలిసి కూడా ఆయన పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడ్ని పోలీసులపై దౌర్జన్యం చేసి మరీ దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయనను అడ్డుకోవడానికి ఓ పోలీసు అధికారి చెంప చెళ్లుమనిపించారని చెబుతున్నారు. ఇప్పుడు గోరంట్ల మాధవ్ .. జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది

# 27 కిలో మీటర్లు,లక్షలాది జనం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి శోభాయాత్రను కమలానంద భారతి స్వామి ప్రారంభించారు.కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై కోటి మీదుగా ప్రధాన ర్యాలీ తో కలసి తాడ్ బంద్ వీర హనుమాన్ దేవాలయం వరకు శోభయాత్ర ఉంటుందని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కేంద్రీయ అధికార ప్రతినిధి డాక్టర్ శశిధర్ తెలిపారు.

హిందువులు ఐక్యత పెంపొందించడానికి దేవాలయాల వ్యవస్థను,గోమాతను రక్షించుకోవడానికి ఒక సంఘటిత శక్తిగా హిందూ ధర్మాన్ని కాపాడడానికి ఈ శోభ యాత్ర జరుగుతుందని స్వామిజీ కమలానంద భారతి తెలిపారు.ఈ శోభాయాత్ర భాగ్యనగర్ కి ఒక సంస్కృతి కి ప్రతిక అని శశిధర్ తెలిపారు. దేశద్రోహులకు,మతోన్మాద వ్యక్తులకు భారతదేశంలో స్థానం లేదని శశిధర్ తెలిపారు.

# గంటా ఫ్రస్టేషన్ కు ఫుల్ స్టాప్ ఎప్పుడూ...

విశాఖపట్టణం, ఏప్రిల్ 12, గంటాశ్రీనివాసరావు సీనియర్ రాజకీయ నాయకుడు. ఆయన పార్టీలు మారినా అధికారంలో ఉన్న పార్టీలో చేరి మంత్రి అయ్యారు. ఆయనకు ఉన్న అంగబలం, అర్ధబలం మంత్రిపదవిని తెచ్చిపెట్టాయి. తొలుత తెలుగుదేశం పార్టీలో చేరి 2004లో చోడవరం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత ప్రజారాజ్యం పార్టీలో చేరి అనకాపల్లి నుంచిపోటీ చేసి గెలుపొందారు. తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం అయిన తర్వాత కాంగ్రెస్ హయాంలో మంత్రి పదవిని చేపట్టారు. 1999లో అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2019 లో టీడీపీ నుంచి విశాఖ ఉత్తరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన గంటా శ్రీనివాసరావు విశాఖకు వచ్చి స్థరపడి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. తర్వాత రాజకీయ నాయకుడిగా మారారు.ప్రతి సారీ నియోజకవర్గాలు మారటం ఆయనకు హాబీ. ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలో మరోసారి పోటీ చేయరు. అలా తన రాజకీయాలను నెట్టుకొస్తున్న గంటా శ్రీనివాసరావుకు ఈసారి మాత్రం చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కలేదు. తనకంటే పార్టీలో జూనియర్ అయిన వంగలపూడి అనితకు హోంమంత్రిగా నియమించడం, అదే జిల్లాకు చెందిన అయ్యన్నపాత్రుడికి స్పీకర్ పదవి రావడంతో గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కలేదు. అదే సమయంలో గంటా శ్రీనివాసరావు వియ్యంకుడు నారాయణకు మంత్రి పదవి దక్కడంతో పాటు జనసేన నుంచి కాపులు, టీడీపీ నుంచి కాపులు ఎక్కువగా ఉండటంతో సామాజికవర్గం కూడా గంటా శ్రీనివాసరావును దెబ్బతీసిందనే చెప్పాలిఅయితే గంటా శ్రీనివాసరావుపై అధినాయకత్వానికి గతంలో ఉన్న సదభిప్రాయం మాత్రం లేదనే చెప్పాలి. ఎందుకంటే 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు కనీసం ఆయన కూర్చున్న చోటు నుంచి లేచి అప్పటి అధికారపక్షాన్ని ఎదిరించలేదన్న విమర్శలున్నాయి. అదే సమయంలో చంద్రబాబుపైనా, ఆయన కుటుంబసభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా గంటా శ్రీనివాసరావు పట్టీపట్టనట్లు వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. అందుకే ఈసారి మంత్రివర్గంలో దూరం పెట్టారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక ఐదేళ్ల పాటు గంటా శ్రీనివాసరావు సాధారణ ఎమ్మెల్యేగానే చూడాల్సి ఉంటుందిఅందుకే ఆయనలో ఫ్రస్టేషన్ ఎక్కువగా కనిపిస్తుంది. తరచూ ఉద్యోగులపై దూషణలకు దిగడంతో పాటు తరచూ సహనం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి రాలేదన్న అక్కసు ఆయనలో అడుగడుగునా కనిపిస్తుంది. ఇక ఐదేళ్ల పాటు కాపు సామాజికవర్గం కోటాలో గంటా శ్రీనివాసరావుకు మాత్రం మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదు. నారాయణ చంద్రబాబు మంత్రి వర్గంలో పూర్తికాలం మంత్రిగా కొనసాగుతారు. అలాగే జనసేన నుంచి ఇద్దరు ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన మంత్రులుంటారు. ఈ నేపథ్యంలో గంటా శ్రీనివాసరావుకు కనుచూపు మేరలో మంత్రి పదవి దొరకడం అసాధ్యమని తెలిసి కొంత ఫ్రస్టేషన్ కు గురవుతున్నట్లు కనిపిస్తుంది.

# మార్పు పదాన్నే నమ్ముకున్న జగన్



కడప, ఏప్రిల్ 12, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఒంటరి పోరు చేస్తున్నారు. అయితే ఇది ఎంతవరకూ విజయాన్ని అందిస్తుందన్నది పక్కన పెడితే జగన్ ఆత్మవిశ్వాసానికి మాత్రం మంచి మార్కులు వేయాల్సిందే. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన నాటి నుంచి జగన్ తీసుకున్న రాజకీయ నిర్ణయాలే ఆయనను ప్రజల్లో హీరోగా నిలిచేలా చేశాయన్న దానిలో నిజముంది. సోనియా గాంధీ అంతటి నేతనే ఎదిరించి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టడం అంటే ఆషామాషీ కాదు. అంతేకాదు పదహారు నెలలు జైలులో ఉండటానికి కూడా ఆయన సిద్ధపడ్డాడు. జగన్ కు సుఖాలు ఎంత తెలుసో? కష్టాలు అదేస్థాయిలో అనుభవించిన నేతగా ప్రజల్లో పేరుపొందారు. కష్టాలను కూడా చిరునవ్వుతో స్వీకరించడం జగన్ స్పెషాలిటీ.ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో తిరిగి తామే మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ పదే పదే చెబుతూ క్యాడర్ లో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ ప్రదర్శించే ధైర్య సాహసాలే ఆయనకు ఎక్కువ మంది అభిమానులను తెచ్చిపెట్టాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక సినిమా హీరో కు ఉన్నంత క్రేజ్ జగన్ కు ఉండటం, జగన్ బయటకు వస్తే వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావడం అసాధారణమైన విషయమే. అధికారంలో ఉన్నప్పుడంటే జనసమీకరణ చేశారని అనుకోవచ్చు. ఓటమి తర్వాత రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా జగన్ ను ఊపిరి తీసుకోనివ్వకుండా కార్యకర్తలు చుట్టుముడుతున్నారంటే జగన్ బలం ఏంటో వేరే చెప్పాల్సిన పనిలేదుఅందుకే ప్రత్యర్థులు ఎవరూ జగన్ ను ఎప్పుడూ తక్కువ అంచనా వేయరు. వేయలేరు కూడా. ఆంధ్రప్రదేశ్ లో విచిత్రమైన రాజకీయ పరిస్థితులున్నాయి. అయితే టీడీపీ లేదంటే వైసీపీ అధికారంలోకి రావాల్సిందే. ఈ రెండు పార్టీలకు మరో ప్రత్యామ్నాయం లేదు. ఓటు బ్యాంకు విషయంలోనూ వైసీపీకి బలం మామూలుగా లేదు. క్షేత్రస్థాయిలో బలమైన పార్టీగా ఎదిగిన వైసీపీకి గత ఎన్నికల్లోనూ దారుణంగా ఓటమి చవి చూసినా నలభై శాతం ఓట్లు వచ్చాయంటే సామాన్య విషయమేమీ కాదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. సీట్ల నెంబర్లలో తేడా ఉండవచ్చేమో కానీ, మూడు పార్టీలు కలిస్తే వచ్చిన ఓట్లలో జగన్ పార్టీకి నలభై శాతం ఓట్లు వచ్చాయంటే ఎక్కువ మంది జనం జగన్ అభిమానిస్తున్నట్లే లెక్కేసుకుని మరీ ప్రస్తుత పాలకులు వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాల్సి ఉంటుంది.సహజంగా ఎన్ని మంచి పనులుచేసినా, జనం మార్పు కోరుకుంటారు. జగన్ కూడా బహుశా అదే అంచనాలో ఉన్నట్లుంది. అందుకే చాలా కాన్ఫిడెంట్ గా వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని చెబుతున్నారు. అదే సమయంలో ఇకపై తాను జనంలోనే ఉంటానని కూడా హామీ ఇస్తున్నారు. జగన్ నిజంగా జనంలోకి వస్తే పార్టీకి మరింత హైప్ రావడం ఖాయమన్న అంచనాలు వినపడుతున్నాయి. మరోవైపు వైసీపీ నేతలు వరస అరెస్ట్ లు కూడా పార్టీకి కొద్దో గొప్పో సానుభూతిని తెచ్చిపెడతాయి తప్పించి, నష్టం మాత్రం చేకూర్చవన్న నమ్మకంతో ఫ్యాన్ పార్టీ నేతలున్నారు. మొత్తం మీద ఏతా వాతా జగన్ మాత్రం తదుపరి ముఖ్యమంత్రిని తానేనని ఫిక్స్ అయినట్లే కనపడుతుంది. మరి ప్రజల తీర్పు రావడానికి మరోనాలుగేళ్ల సమయం ఉంది. ఈలోగా ఎన్ని మార్పులు జరుగుతాయన్నది వేచి చూడాలి.

## కాకాణి కోసం ప్రత్యేక బృందాలు

నెల్లూరు, ఏప్రిల్ 12, వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ పార్టీ నేతలపై కూటమి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. అందులో భాగంగానే క్వార్ట్జ్ అక్రమ తవ్వకం, దోపిడీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటూ విచారణకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న మాజీ మంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చుట్టూ పోలీసులు ఉచ్చు బిగిస్తున్నారు. విచారణకు హాజరుకాకపోవడంతో ఇక లాభంలేదని ఆయనపై లుకౌట్ నోటీసులు జారీచేశారట. దీంతో ఆయన విదేశాలకు పారిపోకుండా విమానాశ్రయాల్లోనే అడ్డుకోవచ్చన్నది పోలీసుల ప్లాన్ గా తెలుస్తోంది.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులో కాకాణిపై కేసు నమోదు కావడం, విచారణకు రావాలని ఎన్నిసార్లు నోటీసులిచ్చినా ఆయన లెక్కచేయడంలేదట. నోటీసులను తీసుకునేందుకు కాకాణి ఇంట్లో ఉండడంలేదంట. అయితే ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించడం.. తదితర పరిణామాల నేపథ్యంలో కొద్ది రోజులుగా కాకాణి ఎవ్వరికీ కన్పించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారట.ముఖ్యంగా హైకోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో..కాకాణిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా గాలిస్తున్నారంట. కాకాణి కోసం దాదాపు 7 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని సమాచారం. ఏపీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో సైతం వేటాడుతున్నట్లు సమాచారం. కాకాణి కన్పిస్తే చాలు వెంటనే అరెస్టు చేసేందుకు పోలీసులు రెడీగా ఉన్నారంట.ఇక వైసీపీ హయాంలో మద్యం స్కాం వ్యవహారం మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చుట్టే తిరుగుతోందట. దీంతో సిట్ విచారణకు రావాలంటూ కసిరెడ్డికి ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా..ఆయన కంటిన్యూస్‌గా దుమ్మా కొడుతున్నారంట. బుధవారం విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇచ్చారంట అధికారులు.మరి ఈసారైనా కసిరెడ్డి విచారణకు వెళ్తారా..ఒకవేళ వెళ్లకుంటే సిట్ అధికారులు ఏం చేయబోతున్నారనే ఉత్కంఠ మొదలైంది. 3రోజుల క్రితం కసిరెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్ళిన సమయంలో కూడా హైదరాబాద్‌లో ఆయన లేరని అధికారులు గుర్తించారట. దీంతో ఆయన ఇంటికి నోటీసులు అంటించి, ఆయన బంధువులకు కూడా నోటీసులు ఇచ్చారట పోలీసులు. ఇంతకుముందు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా కూడా కసిరెడ్డి మాత్రం విచారణకు హాజరుకాకుండా దుమ్మాలు కొడుతున్నారంట.వైసీపీ హయాంలో వేల కోట్ల లిక్కర్ అవినీతి జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టీడీపీ ఆరోపించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లిక్కర్ స్కాంపై స్కాన్ చేయాల్సిందే అంటూ విచారణకు ఆదేశించింది ప్రభుత్వం. ఐతే వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన విజయ సాయిరెడ్డి..పార్టీకి రాజీనామా చేసిన తర్వాత లిక్కర్ స్కాంలో కర్మ, కర్త, క్రియ అంతా కసిరెడ్డి అంటూ ఆరోపించి పెద్ద బాంబే పేల్చారు. దీంతో అధికారులు కసిరెడ్డిపాత్రపై ఫోకస్ పెట్టి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైఉన్నారంట.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన కసిరెడ్డి?వైసీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా వ్యవహరించారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కసిరెడ్డి విదేశాల్లో ఉన్న సమయంలోనే అక్కడ లిక్కర్ బిజినెస్ చేసినట్లు అప్పట్లో సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఏ లిక్కర్ కంపెనీ నుంచి ఎంత సరుకు కొనాలో..ఏరోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో ఇదంతా కసిరెడ్డే నిర్ణయించేవారని రాజకీయవర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఐతే నోటీసులకు కూడా కసిరెడ్డి స్పందించకపోవడంతో ఇక ఆయనకు కూడా లుకౌట్ నోటీసులు జారీచేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారట. మరి కసిరెడ్డి పోలీసుల నోటీసులకు స్పందించి వాచారణకు హాజరవుతారా లేక కాకాణిలాగే అజ్ఞాతంలోనే ఉంటారా అన్నది రాబోయే రోజుల్లో తేలిపోనుంది.

## రామయ్య మరణం తీరని లోటు

హైదరాబాద్ వనజీవి రామయ్య మృతిపట్ల సీఎం రేవంత్ సంతాపం వ్యక్తం చేసారు. వనజీవి రామయ్య మరణం సమాజానికి తీరని లోటు. పర్యావరణం లేనిదే మానవ మనుగడ సాధ్యం కాదు. పర్యావరణ పరిరక్షణలో అయన సమాజాన్ని ప్రభావితం చేశారు. దరిపల్లి రామయ్య వనజీవి రామయ్యగా మారారని అన్నారు.

# శారదా పీఠానికి దారేది...

విశాఖపట్టణం, ఏప్రిల్ 12, విశాఖ శారదాపీఠానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇప్పటికే 15 ఎకరాల భూముల అనుమతులు రద్దు చేసిన సర్కార్?తాజాగా ఆక్రమించిన 5వందల కోట్ల విలువైన భూములపై ఫోకస్ చేసింది. ఆ భూములను వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో ఖాళీ చేయకపోతే?తామే కూల్చివేస్తామంటూ నోటీసుల్లో ప్రస్తావించింది.భక్తి ముసుగులో ప్రభుత్వ భూములను ఆక్రమించింది విశాఖ శారదాపీఠం. వందల కోట్లు విలువ చేసే భూములను?ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టింది. ఒకటి కాదు రెండు కాదు?ఏకంగా వందల కోట్లు విలువైన భూములను తమ ఆధీనంలోకి తీసుకుంది. వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది విశాఖ శారదాపీఠం. గత ప్రభుత్వం అండతో విచ్చలవిడిగా భూములను ఆక్రమించింది. వందల కోట్ల భూములను కబ్జా చేసేసింది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత?శారదాపీఠం భూములపై ఫోకస్ చేసింది. తాజాగా ఆక్రమించిన భూములను వెంటనే ఖాళీ చేయాలని పీఠం మేనేజర్‌కు నోటీసులు ఇచ్చింది. అంతేకాదు వారం రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే?తామే ఆక్రమణలను కూల్చివేస్తామని హెచ్చరికలు జారీ చేసింది. సర్వే నంబర్ 90లో ఉన్న రహదారి భూమిని ఆక్రమించుకున్నారని?ఇది ప్రభుత్వ భూమి. ఇందులో నిర్మాణాలు చేశారని నోటీసుల్లో స్పష్టం చేసింది. భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోకూడదో, అక్రమ నిర్మాణాలను ఎందుకు జప్తుచేయకూడదో వారంరోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలో శారదా పీఠం ఉంది. ఈ పీఠం చుట్టూ?జీవీఎంసీ, రెవెన్యూ శాఖకు చెందిన విలువైన భూములు ఉన్నాయి. ఇటు రెవెన్యూ, అటు మున్సిపల్ భూములను పీఠం ఆక్రమించుకుని నిర్మాణాలు చేసినట్లు అధికారులు గుర్తించారు. వీటి విలువ 5వందల కోట్లపైనే. ఈ భూముల సర్వేకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించడంతో శారదాపీఠం అడ్డుకుంది. భూములపై దృష్టి పెట్టిన కూటమి సర్కార్?కలెక్టర్, జేసీలను అమరావతికి పిలిపించి భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకుంది. ఆ తర్వాత ఆక్రమణలపై శారదాపీఠానికి నోటీసులివ్వాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం-1905లోని సెక్షన్ 7 కింద?పెందుర్తి తహసీల్దార్ శారదాపీఠానికి నోటీసులు ఇచ్చారు. వీఎంఆర్‌డీఏ ఆమోదించిన మున్సిపల్ స్థలం కూడా పీఠం ఆక్రమణలో ఉంది. దాన్ని స్వాధీనం చేసుకునేందుకు వీఎంఆర్‌డీఏ కమిషనర్ హోదాలో కలెక్టర్ మరో నోటీసు ఇవ్వనున్నారు.శారదా పీఠం విశాఖ నగరంలోని పెందుర్తి మండల పరిధిలోని చినముషిడివాడలో ఉంది. ఇక్కడ సర్వే నెంబరు 87/1లో ఈనాం పుంజ 4.85 ఎకరాలుంది. ఇందులో 35 సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది. ఇది వీఎంఆర్డీఏ ఆమోదించిన లే-అవుట్‌లో (ఎల్‌పీ నెంబరు 11/86) రోడ్డుగా ఉంది. క్షేత్రస్థాయిలో శారదా పీఠం కార్యాలయ భవనం, గెస్ట్‌హౌస్, స్వామిజీ పీఠం, తారు రోడ్డుతో ప్రవేశ గేటు అందులో ఉన్నాయి. సర్వే నెంబరు 90లో పోరంబోకు భూమి 72 సెంట్లు ఉంది. ఇందులో 22 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో రస్తాగా నమోదైంది. ఈ 22 సెంట్లలో ప్రస్తుతం పీఠం దేవాలయం, తారు రోడ్డు, సగం వరకు కమ్యూనిటీహాల్ భవనం ఉన్నాయి. 91/1 సర్వే నెంబరులో సర్కార్ పుంజ 2.96 ఎకరాలు, 91/3 సర్వే నెంబరులో 1.30 ఎకరాలుంది. ఈ రెండింటి పరిధిలో 16 సెంట్లు వీఎంఆర్డీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలంగా ఉంది. ఇందులో ప్రస్తుతం విద్యార్థులకు, టీచర్లకు వసతి గృహంతోకూడిన వేదపాఠశాల ఉన్నాయి. సర్వే నెంబరు 91/9లో 81 సెంట్లు సర్కార్ పుంజ ఉండగా, అందులో 41 సెంట్లలో 3 దేవాలయాలు, సగం కమ్యునిటీ హాల్ నిర్మించి పీఠం ఆధీనంలో ఉన్నాయి.విశాఖలో 300 కోట్లు విలువజేసే భూమిని రూ.15 లక్షలకు శారదాపీఠానికి గత ప్రభుత్వం అప్పగించింది. మార్కెట్ విలువ వసూలు చేయాల్సి ఉన్నా?తక్కువ ధరకే కట్టబెట్టారు. ఎకరా రూ.1.5 కోట్లు విలువ ఉండగా?కేవలం రూ.1 లక్షకే శారదా పీఠానికి భూములను కేటాయించింది. భూముల కేటాయింపులకు జీవీఎంసీ ఆమోదం పొందలేదు. ఎన్వోసీ కూడా తీసుకోలేదు. వేద పాఠశాల కోసం భూములు తీసుకుని వాణిజ్య అవసరాల కోసం అనుమతి కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక శారదా పీఠానికి అక్రమంగా ఇచ్చిన భూములు రద్దు చేసింది.

# సచివాలయ ఉద్యోగల రేషనలైజేషన్

గుంటూరు, ఏప్రిల్ 12, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. కొంత మందిని ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేయనున్నారు. దీనిపై సచివాలయ ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. రేషనలైజేషన్ వ్యతిరేకించకపోయినా కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కూటమి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి భాస్కర్ కాటంనేని జీవో నెంబర్ 3ను విడుదల చేశారు. అందులో ఉద్యోగుల విభజనపై స్పష్టత ఇచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన కోసం.. ఉద్యోగుల విభజన చేస్తున్నట్లు తెలిపారు. ఈ మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్లు పాటించాలని సూచించారు.ఫంక్షనరీల రేషనలైజేషన్, జిల్లాల వారీ గ్రామ/వార్డు సచివాలయాల జాబితాలు, జనరల్ పర్పస్ ఫంక్షనరీలను నియమించాల్సిన హోదాల మార్గదర్శకాలకు జత చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ తదనుగుణంగా అవసరమైన చర్య తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయా (11,162 గ్రామ, 3,842 వార్డు సచివాలయాలు)ల్లో 1,30,694 మంది ఉద్యోగులు ఉన్నారు.

3 రకాలుగా వర్గీకరణ..

గ్రామ/వార్డు సచివాలయాలలో పనిచేసే ఫంక్షనరీస్‌ను ప్రభుత్వం మూడు కేటగిరీలు వర్గీకరించింది. సేవలు, పథకాలను సమర్థవంతంగా, రియల్ టైమ్‌లో అందించడం, కార్యక్రమాల అమలు కోసం వర్గీకరణ చేపట్టింది. 1. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ (జనరల్ పర్పస్), 2. టెక్నికల్ ఫంక్షనరీస్ (స్పెసిఫిక్ పర్పస్), 3.యాస్పిరేషనల్ సెక్రటరీలుగా విభజించింది.

1.జనరల్ పర్పస్ ఫంక్షనరీస్..

ఎ.గ్రామ సచివాలయం- పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్ ఎ-ఎ), డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రొసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా పోలీస్.

2.స్పెసిఫిక్ పర్పస్ ఫంక్షనరీస్..

ఎ. గ్రామ సచివాలయం- వీఆర్‌వో, ఏఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్/ హార్టికల్చర్/ సెరికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ/ ఫిషరీష్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్.

బి.వార్డు సచివాలయం- వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ.

3.యాస్పిరేషనల్ ఫంక్షనరీస్..

నియమించబడే ఫంక్షనరీల్లో ఒకరిని గ్రామ / వార్డు సచివాలయాలలో యాస్పిరేషనల్ ఫంక్షనరీస్‌గా నియమిస్తారు.

జనాభా ప్రాతిపదికన..

2,500 మంది జనాభా ఉన్న సచివాలయాలను ఏ కేటగిరీగా, 2,501 నుంచి 3,500 వరకు జనాభా ఉంటే బీ కేటగిరీగా, 3,501 కంటే ఎక్కువగా జనాభా ఉంటే సీ కేటగిరీగా విభజించారు. ఆ మేరకు సచివాలయ సిబ్బందిని కుదించారు.

2,500 మంది జనాభా ఉన్న సచివాలయానికి (ఏ కేటగిరీ) ఆరుగురు (మల్టీపర్పస్ ఫంక్షనరీస్-2, టెక్నికల్ ఫంక్షనరీస్-4), 2,501 నుంచి 3,500 వరకు జనాభా ఉన్న సచివాలయానికి (బీ కేటగిరీ) ఏడుగురు (మల్టీపర్పస్ ఫంక్షనరీస్-3, టెక్నికల్ ఫంక్షనరీస్-4), 3,501 కంటే ఎక్కువగా జనాభా ఉన్న సచివాలయానికి (సీ కేటగిరీ) ఎనిమిది మంది (మల్టీపర్పస్ ఫంక్షనరీస్-4, టెక్నికల్ ఫంక్షనరీస్-4) కేటాయించారు.

1. ఏ కేటగిరీ (2,500 జనాభా వరకు)

ఏ. గ్రామ సచివాలయం- 1. పంచాయతీ కార్యదర్శి లేదా డిజిటల్ అసిస్టెంట్ 2, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- 1. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ లేదా వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రొసెసింగ్ సెక్రటరీ. 2. వార్డు వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్ సెక్రటరీ లేదా మహిళా పోలీస్.

2. బీ కేటగిరీ (2,501 నుంచి 3,500 జనాభా వరకు)

ఏ. గ్రామ సచివాలయం- 1. పంచాయతీ కార్యదర్శి, 2. డిజిటల్ అసిస్టెంట్ 3, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లేదా మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- 1. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, 2. వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రొసెసింగ్ సెక్రటరీ. 3. వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ లేదా మహిళా పోలీస్.

3. సీ కేటగిరీ (3,501 కంటే ఎక్కువగా జనాభా)

ఏ. గ్రామ సచివాలయం- 1. పంచాయతీ కార్యదర్శి, 2. డిజిటల్ అసిస్టెంట్ 3, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, 4. మహిళా పోలీస్.

బి.వార్డు సచివాలయం- 1. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, 2. వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రొసెసింగ్ సెక్రటరీ. 3. వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, 4. మహిళా పోలీస్.



## పద్మశ్రీ వనజీవి రామయ్య కన్ను మూత

ప్రజాబలం ప్రతినిధి,ఖమ్మం: పద్మశ్రీ అవార్డు గ్రహీత వృక్ష ప్రేమికుడు దరిపెల్లి. రామయ్య (వనజీవి రామయ్య) కన్నుమూశారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కోటి మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడిగా పేరు గాంచిన ఆయనను ×2017లో కేంద్రం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్య స్వస్థలం

## నల్లగొండ జిల్లా కేంద్రంలో దారుణ హత్య

నల్గొండ జిల్లా కేంద్రం రామగిరి లోని గీతాంజలి కాంప్లెక్స్ లో ఓ వ్యక్తి ని గుర్తుతెలియని దుండగులు అతి కిరాతకంగా నరికి చంపారు. ఎస్పీ ఆఫీస్,టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరం లోనే ఘటన జరిగింది. మృతుడు పట్టణం లోని మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ ఓనర్ సురేష్(37). దాడిని తప్పించుకునే ప్రయత్నం చేసిన సురేష్..వేట కత్తులతో దుండగులు వెంటాడి నరికి చంపారు. కుటుంబ కలహాలు,పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వంగవీటి రాధాకు పెద్ద పదవి

విజయవాడ, ఏప్రిల్ 12, ఏపీ సీఎం చంద్రబాబు కాపులకు పెద్ద పీట వేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇటీవలే సోమువీర్రాజు, కొణిదెల నాగబాబుకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చింది కూటమి ప్రభుత్వం. తాజాగా కాపు సామాజికవర్గానికి చెందిన మరో కీలక నేత వంగవీటి రాధాకు చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు రాధాతో చంద్రబాబు మాట్లాడారు. అంతేకాదు త్వరలో వంగవీటి రాధాకు చంద్రబాబు కీలక పదవి ఇవ్వనున్నారని సమాచారం. ఆ మేరకు రాధాతో చంద్రబాబు చెప్పినట్లు తెలుస్తోంది.వంగవీటి రాధా 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. అయితే ఆయన ఆ ఎన్నికల్లో పోటీచేయలేదు.. కేవలం టీడీపీ అభ్యర్థుల తరఫున ప్రచారం మాత్రమే చేశారు. కానీ 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింద.. అయితే రాధా పార్టీ కార్యక్రమాలకు కొంతకాలం దూరంగా ఉన్నారు. అయితే ఆ తర్వాత మళ్లీ యాక్టివ్ అయ్యారు.. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకంగా కలవడంతో ఆయన జనసేన పార్టీలోకి వెళతారనే టాక్ వినిపించింది. కానీ ఆయన మాత్రం టీడీపీలోనే కొనసాగారు.. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయన వైఎస్సార్‌సీపీలోకి తిరిగి వెళతారంటూ కొందరు ప్రచారం చేశారు. ఆయన మాత్రం పార్టీ మారలేదు.వంగవీటి రాధా 2024 ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం జరిగినా.. ఆయన మాత్రం కేవలం కూటమి పార్టీల తరఫున ప్రచారానికి పరిమితం అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీల అభ్యర్థుల్ని గెలిపించాలని ప్రచారం చేసి విజయం కోసం కృషి చేశారు. అలాగే కూటమి అధికారంలోకి వస్తే.. పదవి ఇస్తామనే భరోసా కూడా ఇచ్చినట్లు టాక్ వినిపించింది. ఈ క్రమంలో ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐదు స్థానాల్లో ఒకటి రాధాకు కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ ఆయనకు పదవి దక్కలేదు. ఈ క్రమంలో చంద్రబాబును కలవడంతో రాధాకు పదవిపై చంద్రబాబు ఏదైనా హామీ ఇచ్చారా అనే ప్రచారం జరుగుతోంది. త్వరలోనే ఆయనకు పదవి వస్తుందని అనుచరులు భావిస్తున్నారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది.రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలిచారు. 2008లో ఆయన ప్రజారాజ్యం పార్టీలో చేరి.. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. రాధా 2014 ఎన్నికల ముందు వైఎస్సార్‌సీపీలో చేరి.. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు. ఆయన 2015లో వైసీపీ విజయవాడ నగర అధ్యక్షుడిగా, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్తగా పని చేశారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు.వంగవీటి రాధాకు కూడా ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని గతంలోనే చెప్పారు చంద్రబాబు. ఎమ్మెల్సీలుగా కాపు సామాజికవర్గ నేతలకు అవకాశం కల్పించడం ద్వారా కాపుల్లో పట్టు సాధించనున్నారు చంద్రబాబు. ఇప్పుడు రాధాతో చంద్రబాబు భేటీ ఆసక్తికరంగా మారింది. తాజా రాజకీయ పరిణామాలు, ఇటీవల ఇచ్చిన ఎమ్మెల్సీ పదవుల్లో సామాజిక సమీకరణాలపై ఇరువురూ చర్చించినట్లు సమాచారం. అతి త్వరలో కీలక పదవి ఇవ్వనున్నట్లు రాధాకు సీఎం చంద్రబాబు చెప్పినట్టు సమాచారం. చంద్రబాబుతో జరిగిన చర్చ గుడ్ మూడ్ తో ఉందని తన సన్నిహితులతో రాధా చెప్పినట్లు తెలుస్తోంది.

# ఎయిర్ పోర్ట్ టూ ఫోర్త్ సిటీ మెట్రో కనెక్టవిటీ అడుగులు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, ఏప్రిల్ 12, హైదరాబాద్ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రేవంత్ రెడ్డి సర్కార్ మెట్రో రైలు సేవలను మరింత విస్తరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు మెట్రో సేవలను 40 కిలోమీటర్ల మేర విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కొత్త మెట్రో మార్గానికి సంబంధించిన డీపీఆర్‌ను తక్షణమే సిద్ధం చేసి, కేంద్రానికి పంపాలని సూచించారు.ఫ్యూచర్ సిటీ దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతుండగా.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెట్రోను మీర్ ఖాన్ పేట వరకు పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

ఈ విస్తరణ బాధ్యతను హెచ్‌ఎండీఏ, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ సంయుక్తంగా చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 24,269 కోట్ల అంచనాతో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్రానికి సమర్పించింది.

ఈ ప్రాజెక్టును రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి భాగస్వామ్య పద్ధతిలో చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారుకేవలం మెట్రోనే కాదు, రీజినల్ రింగ్ రోడ్, జాతీయ రహదారుల అభివృద్ధి పైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్- విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే.. హైదరాబాద్ నుంచి రాయ్‌పూర్ వరకు, మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారుల ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎన్‌హైచ్‌ఏఐకి పంపించాలని సూచించారు.

భూ సేకరణలో ఏర్పడుతున్న సమస్యలపై సీఎం ఆరా తీశారు. పంటలు ఉన్న భూముల విషయంలో నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ అంగీకరించకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని అధికారులు తెలియజేశారు.ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కాంగ్రెస్ లో గందరగోళం

**కరీంనగర్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12,** కరీంనగర్ కాంగ్రెస్ రాజకీయాలు రసవత్తరంగామారుతున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ వర్సెస్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మధ్య కోల్డ్ వార్‌తో క్యాడర్లో గందరగోళం నెలకొందట. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచే ఇద్దరి మధ్య గ్యాప్ ఓపెన్ సీక్రెటే అని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌దే పెత్తనం అన్న టాక్ ఎప్పటినుంచో ఉంది. ఐతే గత అసెంబ్లీ ఎన్నికల్లో పొలిటికల్ ఈక్వేషన్స్‌లో భాగంగా హుస్నాబాద్ నుంచి పోటీ చేసి గెలుపొందారు.కరీంనగర్లో బీఆర్ఎస్ జెండా ఎగిరింది.. ఐనా కరీంనగర్ కేంద్రంగా మంత్రి పొన్నం పాలిటిక్స్ నడిపిస్తున్నారు.. మరోవైపు సుడా చైర్మన్‌గా ఉన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్‌లో పట్టు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు.. ఇదే లోకల్‌గా ఆధిపత్యపోరుకు దారితీసిందనే టాక్ వినిపిస్తోంది.. అంతేకాదు నరేందర్‌రెడ్డికి సుడా చైర్మన్ పదవి దక్కకుండా పొన్నం ప్రయత్నించాడని, మంత్రి శ్రీధర్‌బాబు ఆశీస్సులతో సుడా చైర్మన్ సీట్లో కూర్చున్నారనేది లోకల్ సర్కిల్స్‌లో వినిపించే చర్చ..కరీంనగర్‌లో మంచి పట్టున్న మంత్రి పొన్నంకు పార్టీ అధిష్టానం నుంచి కూడా సపోర్ట్ ఉంది.. ఐతే 2023లో అధికారంలోకి వచ్చిన తరువాత సుడా చైర్మన్ విషయంలో తన మాట నెగ్గించుకున్నారు మంత్రి శ్రీధర్‌బాబు.. అలా ఆ సీటులోకి వచ్చి కూర్చున్న నరేందర్ రెడ్డి తన పట్టు పెంచుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఇక్కడే మంత్రి పొన్నంతో ఆయనకు ఆధిపత్య పోరు మొదలైందని తెలుస్తోంది.. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సన్న బియ్యం పంపిణి కార్యక్రమం చేపడితే..అదే సమయంలో ముఖ్యమైన ప్రెస్ మీట్ అంటూ కబురు పంపారట సుడా చైర్మన్.. ఇలా ఇద్దరూ ఒకే సమయంలో మీడియా సమావేశాలు నిర్వహించడం, ఒకరి కార్యక్రమాలకు మరొకరు హాజరుకాకపోవడంతో క్యాడర్‌లో అయోమయం మొదలైందనేది లోకల్ న్యూస్..ప్రస్తుతం ఎమ్మెల్యేగా పొన్నం హుస్నాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తుండడం, మంత్రిగా పర్యటనలు సాగిస్తున్న క్రమంలో.. ఏదైనా సమస్య వస్తే తప్పనిసరి పరిస్థితుల్లో క్యాడర్‌కు నరేందర్ రెడ్డే దిక్కవుతున్నారట. ప్రస్తుత పరిస్థితుల్లో సుడా చైర్మన్ ను కాదనే పరిస్థితి అక్కడ లేదట..అలా అని పొన్నం ప్రభాకర్ ను దూరం పెట్టుకోలేమని వారు అంటున్నారట. అయితే క్యాడర్ నే కాదు.అధికార యంత్రంగాన్ని సైతం తన గ్రిప్ లో పెట్టుకోవాలని సుడా చైర్మన్ చూస్తుంటే.. మంత్రి హోదాలో పొన్నం తన మాట చెల్లు బాటయ్యేలా ఆదేశాలిస్తున్నారట. ఇలా ఇద్దరి మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరుతో కరవమంటే కప్పకు కోపం..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా ఉందట అధికారులు, క్యాడర్ పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు బీఆర్ఎస్, బీజేపీలకు అనుకూలంగా మారుతున్నాయట. మరి రాబోయే రోజుల్లో వీరిద్ధరి మధ్య ఆధిపత్య పోరు ఎటు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

## పోలీసుల పేరుతో టిక్కెట్ల స్కామ్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12,** ఉప్పల్ స్టేడియం లో విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ దేవ్ రాజ్ ,ట్రెజరర్ శ్రీనివాస్ తో సమావేశం అయి టిక్కెట్ల దుర్వినియోగం పై ఆరా తీశారు. శనివారం ఉప్పల్లో మ్యాచ్ ఉండడంతో టికెట్ల పంపకం ప్రక్రియను ఎలా చేస్తున్నారన్న దానిపై వివరాలు తెలుసుకున్నారు. కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో సెక్రటరీ, ట్రెజరర్ లపై ఆరోపణలు వచ్చాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ నుండి వచ్చే ప్రతి కాంప్లిమెంటరీ టికెట్ మొదటగా చేరుకునేది వీళ్లిద్దరు వద్దకే కాబట్టి వీరిద్దరి నుండే టికెట్లు పక్కదారు పట్టినట్టు భావిస్తున్నారు విజిలెన్స్ అధికారులుస్టేడియంలో కార్ పాసులు, బైక్ పాసులు తన సొంత మనుషులకే జారీ చేస్తున్నట్టు అభియోగాలు ఉన్నాయి. కాంప్లిమెంటరీ టికెట్లు చాలావరకు పక్కదారి పట్టినట్లు భావిస్తున్న విజిలెన్స్ అధికారులు ఈ దిశగా ఆధారాల కోసం ఆరా తీస్తున్నారు. కాంప్లిమెంటరీ టికెట్ల పంపిణీ విషయంలో కీలకపాత్ర వహిస్తున్న సెక్రటరీ దేవరాజ్ ట్రెజరర్ శ్రీనివాస్ గురించి పలు ఫిర్యాదులు పోలీసులకు అందాయి. ఒప్పందం ప్రకారం 10% కాంప్లిమెంటరీ టికెట్లు హెచ్సీఏ కి వస్తున్నా... సన్ రైజర్స్ వాళ్ళు తక్కువగా ఇస్తున్నారు అంటూ బయట ప్రచారం చేసి.. తమ వర్గానికి టికెట్లను పంపిణీ చేస్తున్నట్టు గుర్తించారు. రాచకొండ పోలీసులు ఎక్కువ మొత్తంలో టికెట్లు తీసుకుంటున్నారంటూ బయట ప్రచారం చేసిన సెక్రటరీ వ్యవహారాన్ని కూడా పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. మ్యాచ్ లు జరుగుతున్న విధి నిర్వహణలో పోలీసులు ఉంటారు. వారికి పాసులు ఇవ్వరు. అవి కాకుండా ఎవరికైనా పాసులు ఇచ్చినా వ్యక్తిగతంగా ఇస్తారు కానీ పోలీసు శాఖ కోసం ఇవ్వరు. ఈ విషయంలోనూ తప్పుడు ప్రచారం చేయడంపై ఆరా తీసి.. అక్రమాలను బయట పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్న ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఉచిత టిక్కెట్ల కోసం వేధింపులు పెరిగిపోయాయని సన్ రైజర్స్ హైదరాబాద్ టీం యాజమాన్యం ఆరోపణలు చేసింది. ఈ వివాదం విషయంలో సీఎం రేవంత్ విజిలెన్స్ దర్యాప్తునకు ఆదేశించారు. ఆ తర్వాత హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ ఓ ఒప్పందానికి వచ్చాయి. ఒప్పందానికి వ్యతిరేకంగా ఎలాంటి చిన్న పనిచేయాలని అడగబోమని రాసిచ్చారు. బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ ట్రైపార్టీ ఒప్పందం మేరకు పని చేసేందుకు ఇరు వర్గాలు అంగీకారం తెలుపుతూ ఓ నిర్ణయం తీసుకున్నారు. పాత ఒప్పందం ప్రకారమే స్టేడియం సామర్థ్యంలోని 10 శాతం కాంప్లిమెంటరీ పాసుల కేటాయిస్తారు. అంతే తప్ప.. ఇక హెచ్‌సీఏ అధ్యక్షుడు బ్లాక్ మెయిల్ చేశారని వేరే బాక్సులు.. ఇతర టిక్కెట్లు ఇచ్చే చాన్స్ లేదని ఎస్ఆర్‌హెచ్ స్పష్టం చేసింది. ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించేందుకు ఎస్ఆర్‌హెచ్‌కు పూర్తిగా సహకరిస్తామని హెచ్‌సీఏ హామీ ఇచ్చింది. చర్చలు పూర్తయిన తరవాత వివాదాలన్ని ముగిశాయని హెచ్‌సీఏ-ఎస్ఆర్‌హెచ్ సంయు?క్తంగా ప్రకటించాయి.

# 10 లక్షలు... గులాబీ ప్లాన్




**వరంగల్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12,**ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 10లక్షలు. అంతకు మించి అయినా పర్వాలేదు గాని లెక్క మాత్రం తక్కువ కాకూడదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలకు ఫిక్స్ చేసిన టార్గెట్ ఇది. ఈ నెల 27న వరంగల్ లో నిర్వహిస్తున్న పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు 10 లక్షల జన సమీకరణ చేయాలని గులాబీ బాస్ ఆదేశించారంట. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వరంగల్ కు 10 లక్షల మంది జనాన్ని తరలించగలమా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట గులాబీ పార్టీ నేతలు.గులాబీ పార్టీ రజతోత్సవ సంబురాలకు సిద్దమవుతోంది. పార్టీ 24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది.. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో జిల్లాల వారిగా నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో లీడర్లకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ 10 లక్షల మందితో రజతోత్సవ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని ఆర్డర్ పాస్ చేశారంట.అధికారంలో లేకపోయినా భారీ జన సమీకరణతో కనీవినీ ఎరుగని రీతిలో బహిరంగ సభను నిర్వహించి పార్టీ సత్తా ఏంటో నిరూపించాలని చెప్పారంట కేసీఆర్. దీంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా జిల్లా పర్యటనలు చేసి మరీ ఓరుగల్లు సభకు సన్నాహాలు చేస్తున్నారు.. మరోవైపు హరీష్ రావు, కవిత సైతం సైతం రంగంలోకి దిగారు .ఇంతవరకు బాగానే ఉన్నా.. వరంగల్ సభకు జన సమీకరణపైనే పార్టీ వర్గాల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయట. ఒక్కో నియోజకవర్గం నుంచి 10వేల మంది జనాన్ని తరలించేలా ప్లాన్ చేస్తున్నారట. అయితే కనీసం 3వేల నుంచి 5వేల మందిని తరలించడం కూడా కష్టమేననే టాక్ వినిపిస్తోందట. అలా ఒక్కో నియోజకవర్గం నుంచి 5వేల మందిని తరలించినా 100 నియోజకవర్గాలకు 5 లక్షల మందే అవుతారు. కానీ కేసీఆర్ టార్గెట్ ఫిక్స్ చేసింది 10 లక్షల జనసమీకరణ కోసం.మరి అంత మందిని వరంగల్ సభకు ఎలా తరలించాలనేది అర్థంకాక తలలు పట్టుకుంటున్నారంట గులాబీ పార్టీ నేతలు. అందులోనూ మెజార్టీ ఎమ్మెల్యేలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నారని..హైదరాబాద్ నుంచి జనాన్ని తరలించడం సాధ్యం కాదని సిటీ ఎమ్మెల్యేలు ఇంటర్నల్ గా చెబుతున్నారట. అసలే సమ్మర్ సీజన్ కావడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం జనాన్ని తరలించడం అంత ఈజీ కాదని అంటున్నారంట. ఐతే ఏ గ్రామం నుంచి ఎంత మంది వస్తారో ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుని,..వచ్చే వాళ్లు చేజారిపోకుండా సభకు తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారట గులాబీ లీడర్లు.10 లక్షల మందితో వరంగల్ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని టార్గెట్ ఫిక్స్ చేసిన కేసీఆర్.. జనసమీకరణ బట్టే నియోజకవర్గాల్లో నాయకుల సత్తా ఏంటో తెలుస్తుందని చెప్తున్నారంట. రాబోయే రోజుల్లో పార్టీ పదవులు, ఎన్నికల్లో టిక్కెట్లు, మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టుల వంటి వాటిని పరిగణలోకి తీసుకుంటామని పరోక్షంగా స్పష్టం చేస్తున్నారని పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే వరంగల్ సిల్వర్ జూబ్లీ సభకు భారీ ఎత్తున జనాన్ని తరలించి తమ సత్తా చాటుకోవాలని నేతలు ప్రయత్నిస్తున్నారంట. మరి గులాబీ బాస్ కేసీఆర్ ఇచ్చిన టార్గెట్ ను పార్టీ నేతలు రీచ్ అవుతారా లేదా అన్నది తెలియాలంటే ఈనెల 27 వరకు ఆగాల్సిందే.

### నిర్ణయం చెప్పండి

వరంగల్ జిల్లా హనుమకొండలో బీఆర్ఎస్ నిర్వహించతలపెట్టిన రజతోత్సవ సభపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ జరిపి కోర్టు.. ప్రతివాదులకు కీలక ఆదేశాలు ఇచ్చింది.ఈనెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయించింది. భారీ ఎత్తున సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 10గంటల వరకు సభ నిర్వహిస్తామని, అందుకు అనుమతి ఇవ్వాలని వరంగల్ పోలీసులను బీఆర్ఎస్ ఆశ్రయించింది. అయితే, అందుకు పోలీసుల నుంచి అనుమతి రాకపోవటంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈ ఇవాళ కోర్టులో విచారణ జరిగింది. సభకోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్ ను అనుమతించక పోవటం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటం వల్లనే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు.హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని బీఆర్ఎస్ ప్రతివాదులుగా చేర్చింది. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరపు న్యాయవాది సమయం కోరారు. ఈనెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కోర్టు ఈనెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఓఆర్ఆర్ పరిధిలో చెరువుల లెక్కలు తీస్తున్న హైడ్రా



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12,** ఓఆర్ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురాడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించింది. ఎక్కడ చెరువు ఉంది.. ఆ చెరువు విస్తీర్ణం ఎంత, కాలువలు, నాలాల పరిస్థితి ఏంటి..? అనే సమాచారంతో పాటు ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని సేకరిస్తోంది.ఈ క్రమంలో ఎన్ ఆర్ ఎస్ సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్)తో హైడ్రా ఒప్పందం కుదుర్చుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ , ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. చెరువుల ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు ఇలా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాడానికి ఎన్ ఆర్ ఎస్ సీతో నేడు కుదుర్చుకున్న ఒప్పందం మైలురాయి లాంటిదన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యమన్నారు.చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పర్యావరణ హితమైన నగరాన్ని రూపొందించడానికి ఇంత పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందని ఎన్ ఆర్ ఎస్ సీ డైరెక్టర్ డా. ప్రకాష్ చౌహాన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే.. దేశంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్ పేరుగాంచుతుందని అన్నారు. హైడ్రా చర్యలతో ఇది సాధ్యమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.విపత్తుల నిర్వహణ, నీటి వనరుల రక్షణ కోసం జియో ఆధారిత జియోస్పేషియల్ డేటా మద్దతు, సాంకేతిక సహకారం హైడ్రాకు అందుతుంది. రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ సాంకేతికతను వినియోగించి తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) కోసం భౌగోళిక డేటాబేస్‌లను సమగ్రపరిచే భౌగోళిక పోర్టల్ అభివృద్ధితో పాటు జియోస్పేషియల్ డేటాబేస్ సృష్టికి ఎన్ఆర్ఎస్సీ సాంకేతిక మద్దతును హైడ్రా బృందానికి అందిస్తుంది.భువాన్ పోర్టల్‌లో ఉన్న టీసీయూఆర్ పరిధిలో విపత్తు నిర్వహణ, నీటి వనరుల రక్షణకు సంబంధితంగా ఉండే అన్ని వారసత్వ సమాచారాన్ని ఈ ఒప్పందం ప్రకారం అందించడానికి సిద్ధంగా ఉంటుంది. కొత్త 'జియోస్పేషియల్ డేటా పాలసీ ? 2023' కు అనుగుణంగా 'భూనిధి' పోర్టల్‌లో ఉన్న అన్ని చారిత్రక భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహ డేటా టీసీయూఆర్ ప్రాంతాన్ని కవర్ చేసే మార్గదర్శకాలు అందుబాటులోకి వస్తాయి.

హై-రిజల్యూషన్ ఉపగ్రహ డేటా, వైమానిక ఫోటోగ్రఫీ, డిజిటల్ ఎలివేషన్ మోడల్స్ మొదలైనవి ఎన్ఆర్ఎస్సీ ద్వారా హైడ్రాకు అందుతాయి. ఉపగ్రహం / వైమానిక వనరుల నుంచి సంబంధిత డేటాను తయారు చేయడం, వాటి ఏకీకరణ, ఆస్తి నిర్వహణ / పర్యవేక్షణ కు సంబంధించిన సమాచార సేకరణలో హైడ్రాకు ఎన్ఆర్ఎస్సీ నుంచి అందుతుంది.ఎన్ఆర్ఎస్సీకి చెందిన నేషనల్ డేటాబేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ (ఎన్డీఈఎం) వెబ్ పోర్టల్‌కు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది. ఇది ఇంటిగ్రేటెడ్ ఏరో-స్పేస్ ఆధారిత విపత్తు డేటాను ఉన్న స్థితిలోనే విజువలైజేషన్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వరకు ఉన్న ప్రాంతంతో పాటు జీహెచ్ఎంసీ చుట్టూ ఉన్న 27 మునిసిపాలిటీలు/కార్పొరేషన్ల పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి ఎన్ఆర్ఎస్సీ - హైడ్రా సంయుక్తంగా కృషి చేయనున్నాయి.

# ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12,** ప్రజలు మార్పు కోరుకుంటేనే అధికారంలోకి వస్తామని మాత్రమే బీఆర్ఎస్ నేత కేసీఆర్ బలంగా నమ్ముతున్నట్లుంది. అందుకే దాదాపు పదిహేడు నెలల నుంచి ఆయన ఫాం హౌస్ కే పరిమితమయ్యారు. జనంలోకి పెద్దగా వచ్చేందుకు ఆయన ఇష్టపడటం లేదు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంతగా తిరిగినా, ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు తనను విశ్వసించలేదన్న భావనతో కేసీఆర్ ఉన్నారనిపిస్తుంది. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో ఒక్కసీటును కూడా గెలుచుకోలేకపోయామని భావించిన కేసీఆర్ జనంలోకి రావడం తొందరపడినట్లే అవుతుందని ఫిక్స్ అయిపోతున్నట్లు కనిపిస్తుంది. అందుకే ఆయన ఫాం హౌస్ ను వదిలి బయటకు రావడం లేదు.ఏదైనా పని ఉంటే నేతలను మాత్రమే తన వద్దకు రప్పించుకుంటున్నారు కానీ ఆయన కనీసం హైదరాబాద్ కు కూడా రావడం లేదు. ఏదైనా మెడికల్ చెకప్ లకు మాత్రమే అప్పుడప్పుడు హైదరాబాద్ కు వచ్చి వెళుతున్నారు తప్పించి ఫాం హౌస్ లో ఉంటూ వ్యవసాయ పనుల్లోనే నిమగ్నమయ్యారు. అందులోనే ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ వీలు చిక్కినప్పుడల్లా ఫాం హౌస్ కి వెళ్లి గడిపి వచ్చే వారు. అలాంటిది పార్టీ 2023 ఎన్నికలలో ఓటమి తర్వాత ఇక తెలంగాణలో సమస్యల గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో నల్లగొండ జిల్లాకు వచ్చి రైతుల సమస్యలపై గళం విప్పి వెళ్లడం మినహాయించి పెద్దగా ఆయన బయటకు వచ్చింది లేదుఇక అసెంబ్లీ సమావేశాలకు కూడా ఆయన రావడం మానుకున్నారు. హాజరు వేయించుకోవాలని గవర్నర్ ప్రసంగం రోజు తప్పించి మిగిలిన రోజులు మళ్లీ షరా మామూలే. అసెంబ్లీలోనూ కేటీఆర్, హరీశ్ రావులు మాత్రమే బీఆర్ఎస్ తరుపున మాట్లాడుతున్నారు. ప్రజాసమస్యలను లేవనెత్తుతున్నారు. కేసీఆర్ మాత్రం ప్రజలు తన విలువ తెలుసుకోవాలని భావిస్తున్నట్లుంది. తాను ఉన్నప్పుడు ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిందీ ప్రజలు గుర్తుకు తెచ్చుకుని మరీ వారి మనసుల్లో మార్పు రావాలని, మనం ఎంతగా విమర్శలు చేసినా అవి గాలికి పోతాయి తప్పించి ప్రజలు పట్టించుకోరని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే సుదీర్ఘకాలం పార్టీ ఇన్నర్ మీటింగ్ లు తప్ప బయటకు మాత్రం కేసీఆర్ రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులే తనకు మళ్లీ అధికారాన్ని తెచ్చిపెడతాయని కేసీఆర్ భావిస్తున్నారు. అంతే తప్ప మనం గొంతు చించుకుని, ఎండనకా, వాననకా జనంలో తిరిగినా ఫలితం ఉండదని ఆయన తన అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. తాము ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి గత ఎన్నికల్లో ప్రజలు ఓటేశారని, తిరిగి అదే ప్రజలు తనను గెలిపించి తీరతారన్న నమ్మకంతో గులాబీ బాస్ ఉన్నారు. ఇప్పటి నుంచేవ్యయ ప్రయాసలకోర్చి జనంలోకి వెళ్లినా పెద్దగా ప్రయోజనం ఉండదని, కాంగ్రెస్ ను చేయాల్సిన తప్పులన్నీ చేయించేంత వరకూ వేచి ఉండటమే మంచిదని కేసీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. మొత్తం మీద కేసీఆర్ ఇప్పట్లో జనంలోకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ నెలలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు హాజరై తిరిగి ఫామ్ హౌస్ కే పరిమితం కానున్నారు.

# అసలు ఎన్ని ఎకరాలు.. మిగిలిన సంగతేంటీ...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12,** కంచె గచ్చిబౌలి భూములు. కాదు కాదు హెచ్ సీయూ భూములు. ఆ 400 ఎకరాలపై ఎవరి వాదన వారిదే. ఇన్నాళ్లూ తమ ఆధీనంలోనే ఉన్నాయి కాబట్టి ఆ భూమి తమదే అనేది సెంట్రల్ యూనివర్సిటీ మాట. లీగల్‌గా ఆ ల్యాండ్ గవర్నమెంట్‌దేనని సర్కారు వాదన. ఇంతకీ ఆ భూమి ఎవరిది? హెచ్ సీయూకి అసలు ఎంత స్థలం ఉంది? మొదట్లో ఎంత ఉండేది? ఇప్పుడు ఎంత మిగిలింది? ఇన్నేళ్లలో ఎన్ని వేల ఎకరాలు చేతులు మారాయి? ఈ 400 ఎకరాల కోసమే ఎందుకింత గొడవ జరుగుతోంది? ఈ ప్రశ్నలన్నిటికీ లెక్కలు బయటకు వచ్చాయి. ఆ నిజాలు చాలా చేదుగా ఉన్నాయి. సుమారు 2వేల 700 ఎకరాలతో మొదలైన సెంట్రల్ యూనివర్సిటీ.. 50 ఏళ్లు గడిచే సరికి కేవలం 484 ఎకరాలకే పరిమితమైంది. అంటే సుమారు 2వేల ఎకరాల భూమి ఊఅజ నుంచి వేరు వేరు సంస్థలకు బదలాయించారంటే నమ్మాల్సిందే. 1975లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఏర్పాటైన నాడు.. 2324.05 ఎకరాల భూమిని కేటాయించారు. చాలాకాలం తర్వాత 2004లో మరో 397.16 ఎకరాలు అదనంగా ఇచ్చారు. ఈ మధ్యలో అనేక మలుపులు, ట్విస్టులు కూడా ఉన్నాయి. మొత్తం ల్యాండ్‌లో 105 ఎకరాల్లో చెరువులు, కుంటలు ఉన్నాయి. మరో 400 ఎకరాల భూమి రాళ్లమయం. 255 ఎకరాలు పచ్చని చెట్లతో గ్రీన్ బఫర్ ఏరియాగా ఉంది. 200 ఎకరాల గుండా హైటెన్షన్ కరెంట్ వైర్లు వెళ్తున్నాయి. ఇక, రోడ్లు, నడకదారులకు ఇంకో 65 ఎకరాలు పోయింది. ఈ లెక్కన.. ఎలాంటి నిర్మాణాలు లేకుండా మిగిలిన భూమి విస్తీర్ణం.. 1025 ఎకరాలు.ఈ హెచ్ సీయూ భూముల నుంచి వివిధ సందర్భాల్లో.. వివిధ ప్రభుత్వాల హయాంలో.. వివిధ సంస్థలకు స్థలాలు ధారాదత్తం చేశారు. స్థానిక ఓఖీూ ఆఫీస్ కోసం 5 ఎకరాలు ఇచ్చారు. ట్రిబుల్ ఐటీ కోసం 62 ఎకరాలు కేటాయించారు. ూ౦౦ఖ నేషనల్ గేమ్స్ కోసం 108 ఎకరాలు కట్టబెట్టారు. ూ౦౦ఖ మిలటరీ గేమ్స్ కోసం మరో 13 ఎకరాలు, ూ౦౦ఖ హాకీ స్టేడియం కోసం ఇంకో 14 ఎకరాలు ఇచ్చేశారు. జవహర్ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల భూమిని, సీఆర్ రావ్ ఇన్‌స్టిట్యూషన్‌కు 5 ఎకరాలు, ఏపీట్రాన్స్‌కోకు 5 ఎకరాలు, ఏపీఎస్ఆర్టీసీకి సుమారు 10 ఎకరాలు, ఏపీఎన్జీవోస్ ఇళ్ల స్థలాల కోసం మరో 134 ఎకరాలు.. ఔఎం౦ః సంస్థకు 100 ఎకరాలు.. ఇలా పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు హెచ్ సీయూ భూములను భారీగానే కట్టబెట్టారు. అదే కోవలో.. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ప్రైవేట్ సంస్థకు సైతం 400 ఎకరాల స్థలం అప్పగించారు. ఈ భూమి పైనే ప్రస్తుతం గొడవ జరుగుతోంది. ఇలా 1975 నుంచి 2025 వరకు మొత్తంగా 1212.13 ఎకరాల యూనివర్సిటీ భూమిని వేరు వేరు యాజమాన్యాలకు బదిలీ చేశారు.ఇలా అచ్చంగా హెచ్ సీయూ కు కేటాయించిన మొత్తం భూమి 2721.21 ఎకరాలు. ఇందులో చెరువులు, రాళ్లు, వైర్లు, రోడ్ల కోసం మినహాయించిన భూమి 1025 ఎకరాలు. వివిధ సంస్థలకు కేటాయించిన ల్యాండ్ మరో 1212.13 ఎకరాలు. ఇదంతా తీసేస్తే.. ఈ రోజుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర ప్రస్తుతం మిగిలి ఉన్న భూమి..

# పోలవరం ముంపుపై అధ్యయనం

**కరీంనగర్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదీ జలాలపై అక్రమంగా నిర్మించతలపెట్టిన గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును వెంటనే అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం గోదావరి నదీ యాజమాన్యం బోర్డు (జిఆర్ఎంబి), పోలవరం ప్రాజెక్టు అథారిటీలకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సి) జి.అనిల్ కుమార్ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఏకపక్షంగా ఏపి ప్రభుత్వం గో దావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిపాదించడం, ఇందుకు ప్రత్యేకంగా స్పెషల్ పర్పస్ వెహికిల్(ఎస్‌పివి)గా జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తూ ఈనెల 3వ తేదీన జరిగిన ఏపి మంత్రివర్గ సమావేశం లో నిర్ణయం తీసుకోవడం, ఈనెల 8వ తేదీన ఉత్తర్వులు(జి.వో.నెం.16) జారీచేయడాన్ని తెలంగాణ తీవ్రంగా ఆక్షేపించింది. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు విరుద్ధమని, దీనిపై తెలంగాణ ప్రభుత్వం వ్యక్తపరుస్తున్న అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఏపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆలేఖలో పేర్కొన్నారు. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.80,112 కోట్లు అంచనాలతో 200 టిఎంసి గోదావరి నీటిని మళ్లించుకోవాలని ఏపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని వివరించారు.పోలవరం ప్రా జెక్టు ముంపు ప్రభావంపై సంయుక్త సర్వే చేయాలని, ముంపు, బ్యాక్ వాటర్స్ ప్రభావంపై అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం పోలవ రం ప్రాజెక్టు అథారిటీని కోరింది. గత ఏడాది వ రదల ప్రభావంతో ముంపునకు గురైన నేపథ్యం లో అధ్యయనం సమగ్రంగా జరగాలని తెలంగా ణ ఈఎన్సీ అనిల్ కుమార్ కోరారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌లోని సెంట్రల్ వాటర్ కమిటీ కార్యాలయంలో భేటీ అయింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టు అథారిటీ ఛైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ అనిల్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు భేటీలో పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, అంచనా వ్యయం, నిధులు వం టి తదితర అంశాలపై సమావేశంలో చర్చించిన ట్లు సమాచారం. కొత్తగా సర్వే అవసరం లేదని, గతంలో ఉన్న వివరాలు సరిపోతాయని ఏపీ చీఫ్ ఇంజినీర్లు వాదించగా సంయుక్త సర్వే చే యాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రాంతంలో ముంపును గుర్తిం చే అంశం, పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం ఉండే ప్రాంతాల్లతీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఉన్న అభ్యంతరాలను తెలంగాణ అధికారులు మరోమారు ఈ భేటీలో లేవనెత్తారు. పోలవరం పూర్తి నిల్వ సామర్థ్యం గురించి సమావేశంలో తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. కిన్నెరసాని, ముర్రేడువాగు, ఇతర ప్రవాహాల చర్యల గురించి ప్రస్తావించారు. ఖమ్మం పట్టణం, భద్రాచలం పట్టణాలపై పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం, రామాలయం వద్ద నీటిమట్టం, మణుగూరు భారజల ప్లాంట్ వద్ద వాటర్ లెవెల్స్ అంశంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని రాష్ట్ర అధికారులు మరోసారి అథారిటీని కోరారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తే ఆ ప్రభావం తెలంగాణపై ఏ మేరకు ఉంటుందనే విషయాలపై స్పష్టత రావాలని అథారిటీని తెలంగాణ అధికారులు కోరారు

# ఓటీటీలో రొమాంటిక్ సీన్స్...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12** కొన్నాళ్లుగా మలయాళీ చిత్రాలు బాక్సాఫీస్ ను షేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోహీరోయిన్స్ లేకుండా చిన్న చిత్రాలుగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంటున్నాయి. ఏ జానర్ అయినా కంటెంట్ బలంగా ఉంటే ఆదరిస్తున్నారు ప్రేక్షకులకు. ప్రస్తుతం ఓటీటీలో ఓ మలయాళీ మూవీ గట్టిగా దూసుకుపోతుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఆ సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు. ఇది ఓ థ్రిల్లర్ యాక్షన్ మూవీ. కానీ రొమాంటిక్ సీన్లతో నెట్టింట ఆ మూవీ పేరు మారుమోగుతుంది. అదే అంచక్కల్లకొక్కన్. డైరెక్ట్ర ఉల్లాస్ చంబన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది థియేటర్లలో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి ఊహించని స్థాయిలో వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం ఈ మూవీ ఓటీటీనే ఊపేస్తుంది. ఈ సినిమా తెలుగులో చాప్రా మర్డర్ కేస్ పేరుతో ఆహాలో స్ట్రీమింగ్ అవుతుందిఅయితే మలయాళీ వెర్షన్ మాత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుండగా.. తెలుగు వెర్షన్ మాత్రం ఆహా ఓటీటీలో అందుబాటులో ఉంది. ఈ సినిమాలో లుక్ మన్ అవరన్, చెంబన్ వినోద్ జోస్, మణికందన్ ఆర్ ఆచారి, మేఘా థామస్ కీలకపాత్రలు పోషించారు. మర్డర్ కేసును పోలీసులు ఛేదించడం చుట్టూ ఈ మూవీ స్టోరీ తిరుగుతుంది.

# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ –నేడు ఆయన వర్ధంతి

వెనుకబడిన వర్గాల నుండి ఒక చదుకున్న వ్యక్తి తను వచ్చిన సమాజం అభివృద్ధి గురించి నిస్వార్థంగా , నిబద్ధతతో పని చేస్తే ఎలాంటి మార్పు ఉంటుందో ఉదాహరణే బీపీ. మండల్ జీవితం.

బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి ,సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమిందారీ (భూస్వాములు) కుటుంబం లో జన్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్"(ఓబీసీ) (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది. బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్దమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమించబడ్డాడు.1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్టానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, "ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు" అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు.1967 మార్చి 5న అతను సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించాడు. 1967 నుండి 1970 వరకు లోక్‌సభ సభ్యునిగా ఉన్నాడు. 1972 లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు. 1972 లో అప్పటి బీహార్ ముఖ్య మంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు. ఆ తర్వాత 1974 లో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. 1977 లో జనతా పార్టీ తరపున లోక్ సభకి ఎన్నికై 1979 వరకు కొనసాగాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించా?

# ఎట్టకేలకు భారత్ కు రాణా... మోడీ దౌత్య ఫలితం

ముంబయి దాడుల నిందితుడు తహవ్వుర్‌రాణాను అమెరికా భారత్‌కు అప్పగించింది.ముంబయి దాడులకు బాధ్యుడైన తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించిందని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తెలిపింది.అప్పగింత ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు రాణా.. అమెరికాలో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారని ఎన్ఐఏ తెలిపింది. తేదీ 26 నవంబర్ 2008, ముంబైలో ఉగ్రవాద దాడి జరిగిన రోజు ఇదే. ఈ దాడి జరిగి దాదాపు 17 సంవత్సరాలు అయ్యింది. కానీ ఈ కుట్రలో నిందితులైన చాలా మందికి ఇంకా శిక్ష పడలేదు. ముంబై ఉగ్రవాద దాడుల సూత్రధారి తహవ్వూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుండి భారతదేశానికి తీసుకువచ్చారు. ఇప్పుడు ఈ ఉగ్రవాద దాడిని ఎలా చేశారు..? ఏ కుట్ర పన్నారో త్వరలో బయటపడనుంది. కుట్ర వెనుక దాగి ఉన్న అన్ని రహస్యాలు బయటపడతాయి.ముంబై దాడుల ప్రధాన నిందితుడు తహవూర్ రాణాను ఎన్ఐఏ అధికారులు పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడి నుంచి ఎన్ఐఏ అతని 18 రోజుల కస్టడీకి తీసుకుంది. నిందితుడు తహవూర్ రాణా అమెరికాలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరుడు. రాణాను ఉరితీయాలనే డిమాండ్ ఉంది. అయితే భారతదేశంలో రాణా తరుపున కేసును వాదించడానికి, అతనిని ఉరి నుండి కాపాడటానికి, న్యాయవాది పియూష్ సచ్‌దేవా వకల్తా పుచ్చుకున్నాడు. రాణాకు చట్టపరంగా ఉన్న దారులన్నీ మూసుకుపోవడంతో ఆయన అప్పగింత సాధ్యపడిందని తెలిపింది.తహవ్వూర్ రాణా 2013లో ఆయన స్నేహితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో కలిసి ముంబై దాడులకు పాల్పడినందుకు, డెన్మార్క్‌లో దాడికి ప్రణాళిక వేసినందుకు అమెరికాలో ఆయన దోషిగా తేలారు.ఈ కేసుల్లో, తహవ్వూర్ హుస్సేన్ రాణాకు అమెరికా కోర్టు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది.భారీగా ఆయుధాలు ధరించి శిక్షణ పొందిన పది మంది లష్కరే తోయిబా ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న ముంబయిలోని అనేక ప్రదేశాలు, ప్రసిద్ధ భవనాలపై దాడులు చేశారు. ఈ దాడులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. 160 మందికి పైగా మరణించారు.ముంబయి నగరం 2008 నవంబర్ 26వ తేదీ రాత్రి, అకస్మాత్తుగా తుపాకీ కాల్పుల శబ్దంతో దద్దరిల్లింది. దాడి చేసిన వ్యక్తులు ముంబయిలోని రెండు ఫైవ్ స్టార్ హోటళ్ళు, ఒక ఆసుపత్రి, రైల్వే స్టేషన్లు, ఒక యూదు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.మొదట్లో ఇంత పెద్ద దాడి జరుగుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ క్రమంగా దాడి తీవ్రత అర్థమయింది.నవంబర్ 26వతేదీ రాత్రి, ఉగ్రవాద నిరోధక దళం చీఫ్ హేమంత్ కర్కరే సహా ముంబయి పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు.లియోపోల్డ్ కేఫ్, ఛత్రపతి శివాజీ టెర్మినల్ వద్ద ప్రారంభమైన ఈ మారణకాండ తాజ్ మహల్ హోటల్ వద్ద ముగిసేలోపు దీనిని ఆపేందుకు భద్రతా సిబ్బందికి 60గంటల సమయం పట్టింది. 160మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.దాడిచేయడానికి వచ్చినవారు రెండు గ్రూపులుగా విడిపోయినట్టు ముంబయి పోలీసులు, దర్యాప్తు అధికారులు చెప్పారు.వీరిలో ఇద్దరు వ్యక్తులు లియోపోల్డ్ కేఫ్‌లోకి చేరుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.ఈ కేఫ్‌కి ఎక్కువగా విదేశీయులు వస్తుంటారు.అక్కడ ఉన్న ప్రజలకు ఏం జరుగుతుందో అర్థమయ్యేలోపే వారు విచక్షణారహితంగా తూటాలు పేల్చి అక్కడి నుంచి పారిపోయారు.అధికారిక గణాంకాల ప్రకారం, లియోపోల్డ్ కేఫ్‌లో జరిగిన కాల్పుల్లో 10 మంది మరణించారు.దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో.. ముంబయిలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ కూడా ఒకటి .ఆ సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఉన్నారు.దుండగులు ఒక్కసారిగా విచక్షణారహితంగా తూటాలు పేల్చారు.ఈ కాల్పుల్లో అజ్మల్ అమీర్ కసబ్, ఇస్మాయిల్ ఖాన్ పాల్గొన్నారని దర్యాప్తు అధికారులు తెలిపారు.తరువాత అజ్మల్ అమీర్ కసబ్ పట్టుబడ్డారు కానీ ఇస్మాయిల్ ఖాన్ చనిపోయారు.ఈ కాల్పుల్లో 58 మంది మరణించారు.పెద్దమొత్తంలో మందుగుండు సామగ్రితో దుండగులు ఈ హోటల్‌లోకి ప్రవేశించారు.ఆ సమయంలో అక్కడ 350 మందికి పైగా ఉన్నారని భావిస్తున్నారు.వారిలో చాలా మందిని దుండగులు బందీలుగా చేసుకున్నారు.దాడి చేసిన ఇద్దరు దుండగులను జాతీయ భద్రతా దళ సిబ్బంది హతమార్చారు.తాజ్ మహల్ హోటల్‌లో చెలరేగిన అగ్నిప్రమాదం ప్రజల గుండెల్లో అలానే ఉంది.కాల్పులు, పేలుళ్ల మధ్య, తాజ్ మహల్ హోటల్ కాలిపోవడాన్ని వారింకా మరచిపోలేరు.ఈ భవనం 105 సంవత్సరాల పురాతనమైనది.

గేట్ వే ఆఫ్ ఇండియా సమీపంలో ఉన్న ఈ హోటల్‌కి ఎక్కువగా విదేశీ పర్యటకులు వస్తుంటారు. ఇక్కడి నుంచి సముద్ర తీరం కూడా కనిపిస్తుంది.హోటల్‌పై దాడి జరిగినప్పుడు, భోజన సమయం కావడంతో అక్కడ చాలా మంది గుమిగూడి ఉన్నారు. అప్పుడు దుండగులు అకస్మాత్తుగా కాల్పులు మొదలుపెట్టారు.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, తాజ్ మహల్ హోటల్‌లో 31 మంది మరణించారు.దాడి చేసిన నలుగురు వ్యక్తులు భద్రతా సిబ్బంది చేతిలో చనిపోయారు.కామా హాస్పిటల్ అనేది ఓ చారిటీ ఆసుపత్రి, దీనిని 1880లో ఒక సంపన్న వ్యాపారవేత్త నిర్మించారు.ముంబయి పోలీసుల కథనం ప్రకారం, నలుగురు దుండగులు ఒక పోలీసు వ్యాన్‌ను హైజాక్ చేసి, ఆపై ఆపకుండా కాల్పులు జరిపారు.ఈ క్రమంలో వారు ఆసుపత్రిలోపలికి కూడా ప్రవేశించారు.ఆసుపత్రి బయట జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాద నిరోధక దళం అధిపతి హేమంత్ కర్కరే, ముంబయి పోలీసులకు చెందిన అశోక్ కామ్టే, విజయ్ సలాస్కర్ మరణించారు.దుండగులు నారిమన్ హౌస్‌ను కూడా లక్ష్యంగా చేసుకున్నారు.దీనిని చాబాద్ లుబావిచ్ సెంటర్ అని కూడా పిలుస్తారు.నారిమన్ హౌస్‌లో కూడా అనేక మందిని బందీలుగా చేసుకున్నారు దుండగులు.ఈ భవనం యూదులకు సహాయం చేయడానికి నిర్మించిన కేంద్రం, ఇక్కడ యూదు పర్యటకులు కూడా తరచుగా బస చేసేవారు.ఈ కేంద్రంలో యూదు గ్రంథాల లైబ్రరీ, ప్రార్థనా స్థలం కూడా ఉన్నాయి.దుండగుల ఆట కట్టించేందుకు ఎన్ఎస్‌జీ కమాండోలు ఈ భవనం పక్కనున్న భవనంపైకి హెలికాప్టర్ నుంచి దిగారు. ఎన్ఎస్‌జీ కాల్పుల్లో దుండగులు మరణించారు. అయితే దుండుగుల అదుపులోని బందీలు కూడా చనిపోయారు. ఆ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు వ్యక్తులు, ఇద్దరు దుండగులు మరణించారు.చాబాద్ హౌస్‌పై జరిగిన దాడిలో, దానిని నడిపిన గాబ్రియల్, ఆయన భార్య రివ్కా కూడా మరణించారు. వారి రెండేళ్ల కుమారుడు మోషేను రక్షించారు. ఈ దాడిలో ఆరుగురు యూదులు మరణించారు.

# వేగంగా హై స్పీడ్ ట్రైన్స్...

గాంధీనగర్, ఏప్రిల్ 12గత కొన్నేళ్లుగా భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వందే భారత్, హై స్పీడ్ రైల్, మెట్రో వంటి అత్యాధునిక రైళ్లు ఒక్కొక్కటిగా పట్టాలపైకి ఎక్కి ప్రయాణికులకు సౌకర్యవంతమైందే కాకుండా వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. ఢిల్లీ నుండి వారణాసి దూరం 840 కి.మీ. ప్రస్తుతం ఈ మార్గంలో రైలులో ప్రయాణించడానికి దాదాపు 12 గంటలు పడుతుంది. ఢిల్లీ–వారణాసి హై స్పీడ్ రైలు కారిడార్ పనులు 2029 నాటికి పూర్తవుతాయి. దీని మొత్తం వ్యయం రూ.43 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే వారణాసి నగరం వరకు ఈ మార్గంలో పనులు పూర్తయిన తర్వాత, ఈ మార్గంలో ప్రతిరోజూ 18 రైళ్లు నడుస్తాయని తెలుస్తోంది. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రతి 47 నిమిషాలకు ఒక బుల్లెట్ రైలు నడుస్తుంది. ఢిల్లీ నుండి వారణాసితో సహా ఉత్తరప్రదేశ్‌లోని అనేక నగరాలకు చేరుకోవడం సులభం అవుతుంది.అంతేకాకుండా దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టుల తరహాలో అభివృద్ధి చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే దేశంలో బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. ముందుగా ముంబై–అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైల్వే కారిడార్ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలోనే భారతదేశ తొలి హైస్పీడ్ రైలు తయారీకి రంగం సిద్ధం అయింది.ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసి నుండి రాజధాని న్యూఢిల్లీకి బుల్లెట్ రైలును నడపడానికి భారత ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ నుండి దాదాపు 840 కి.మీ దూరంలో ఉన్న వారణాసికి ప్రయాణం అంత సులభం కాదు. రైలు అయినా, బస్సు ప్రయాణం అయినా, రోడ్డు ప్రయాణం అయినా, వారణాసి చేరుకోవడం అలసిపోయేలా చేస్తోంది. విమాన ఛార్జీలు ఖరీదైనవి కాబట్టి, అందరూ దీనిని ఉపయోగించుకోలేరు. ఇప్పుడు బుల్లెట్ రైలులో కేవలం మూడున్నర గంటల్లోనే ప్రయాణాన్ని పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.బుల్లెట్ రైలు ఉత్తరప్రదేశ్‌కు ఒక వరం లాంటిది. మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీ నుండి వారణాసి వరకు బుల్లెట్ రైలు త్వరలో పరుగలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఢిల్లీ–వారణాసి మధ్య ప్రయాణాన్ని కేవలం మూడున్నర గంటల్లో పూర్తి చేయవచ్చు. రెండు నగరాల మధ్య 12 స్టేషన్లు ఉంటాయి. ఈ రైలు ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్ నుండి ప్రారంభమై నోయిడా సెక్టార్ 146, జెవార్ విమానాశ్రయం, మథుర, ఆగ్రా, ఎటావా, కన్నౌజ్, లక్నో, రాయ్ బరేలి, ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్, భడోహి మీదుగా వారణాసిలోని మండుదిహ్ స్టేషన్‌కు వెళ్తుంది.బుల్లెట్ రైలు కోసం ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్‌లో కొత్త భూగర్భ స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. దీని కోసం 15 కి.మీ సొరంగం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో, యూపీ రాజధాని లక్నోలోని బుల్లెట్ రైలు స్టేషన్ అవధ్ క్రాసింగ్ సమీపంలో ఉంటుంది. ఈ స్టేషన్ అమౌసి విమానాశ్రయం, చార్‌బాగ్ రైల్వే స్టేషన్ మధ్య నిర్మించనున్నారు.

# వనజీవి' రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాం

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ వనజీవి రామయ్య మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం వ్యక్తం చేసారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ 'వనజీవి' రామయ్య కన్నుమూశారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుంది. రామయ్య కి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు. రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృషి చేయడంతోపాటు... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తాము. 'వనజీవి' రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు.

# చౌటుప్పల్ లో ప్రమాదకరంగా రహదారులు

## నాసిరకం డ్రైనేజీ నిర్మాణ పనులపై స్థానికుల కన్నెర్ర..

## వారంలో మూడు చోట్ల డ్రైనేజి లో కుంగిపోయిన వాహనాలు.

యాదాద్రి చౌటుప్పల్లో నిర్మిస్తున్న సర్వీస్ రోడ్లపై డ్రైనేజీ స్లాబ్ల నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి నాణ్యతా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. సిమెంట్, కంకర మరియు ఇతర నిర్మాణ సామగ్రిని సరైన నిష్పత్తిలో ఉపయోగించకపోవడం వల్ల ఈ స్లాబ్లు తక్కువ బరువును కూడా తట్టుకోలేకపోతున్నాయి.దీని కారణంగా ఇటీవల సిమెంట్ లోడ్తో వెళ్తున్న లారీతో పాటు, పలు నీటి ట్యాంకర్లు కూడా ఈ స్లాబ్లపై కుంగిపోయాయి. ఈ ఘటనలు రహదారి భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్ తో అధికారులు అంటకాగారని స్థానికంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మరియు ఆసుపత్రికి చేరుకోవడానికి ఈ సర్వీస్ రోడ్డు ప్రధానమైన మార్గం. అంతేకాకుండా, తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్న పట్టణ ప్రజల కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే, బలహీనంగా నిర్మించిన డ్రైనేజీ స్లాబ్లు తరచూ కుంగిపోవడంతో నీటి సరఫరాకు కూడా అంతరాయం కలుగుతోంది.

# ఉలిక్కిపడ్డ నల్లగొండ టౌన్.

## అతి కిరాతకంగా నరికి హత్య చేసిన గుర్తుతెలియని దుండగులు.

## –టూ టౌన్ పోలీస్ స్టేషన్ కూతవేటు దూరం లోనే మర్డర్.





నల్గోండ గీతాంజలి కాంప్లెక్స్ మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ ఓనర్ సురేష్(37) ను గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో దాడి చేసి హతమార్చారు. గుండెల్లో పొడిచి మెడ పైన వేట కత్తులతో దాడి జరిపారు. దాడిని తప్పించుకునే ప్రయత్నం సురేష్ చేసారు. కుటుంబ కలహాల, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డిఎస్పి శివరాం రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని సిసి ఫుటేజ్ ను పరిశీలించారు.

# రాజ్ గోపాల్ పేట లో హరీష్ రావు పర్యటన



**ప్రజాబలం ప్రతినిధి**సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం రాజ్ గోపాల్ పేట్ గ్రామం లో ఇటీవల కురిసిన అకాల, వడ గండ్ల వర్షాలకు నష్ట పోయిన పంట పొలాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు.

హరీష్ రావు మాట్లాడుతూ వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. నంగునూరు మండల్ రాజగోపాల్ పేట్ గ్రామంలో వడగండ్ల వాన వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది. 9,000 కోట్ల రూపాయలు రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా 5000 కోట్లు రైతుబంధు కోతపెట్టారు.

వానకాలం 9000 కోట్లు ఈ యాసంగి 5వేల కోట్లు మొత్తం 14 వేల కోట్లు ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఆపలేదు కేసీఆర్. పంట బీమాకు సంబంధించి బడ్జెట్లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి 6,000 ఉంటే కేసీఆర్ గారు పదివేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. ఈ 1350 ఎకరాలకు పంట నష్టం ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని వారి తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు గుర్తించాము. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10000 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి.



కేసీఆర్ ఉండంగా అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటులో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు.ఇటు రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు

## ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం

## పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల

## ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత

## మంత్రి నారా లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు

అమరావతి :ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు ధీటుగా తీర్చిదిద్దుతామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.

పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లలో ఎన్నడూలేని విధంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో గత పదేళ్ల కంటే రికార్డు స్థాయిలో ఈ ఏడాది అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షల్లో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో అత్యధికంగా 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు మొత్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు చూసుకుంటే గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో రికార్డు స్థాయిలో అత్యధికగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాల పరంగా చూసుకుంటే ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 34శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 55శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత

ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ గత పదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విషయానికి వస్తే ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది.

మంత్రి లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. ఫలితంగా రికార్డు స్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వైసీపీ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ రద్దు చేసింది. నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం జరిగింది. ఐదేళ్ల తర్వాత 2024 ఏడాదిలో 217 మంది ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. 2024 ఏడాది అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్ మెంట్ చేయడం జరిగింది. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించడంతో పాటు విశ్లేషించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచడం జరిగింది. వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించి వెనుకబడిన విద్యార్థులను కేటగిరీలుగా విభజించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించి వారికి వెన్నుదన్నుగా నిలవడం జరిగింది. మూడు పేరెంట్ టీచర్ మీటింగ్ ల నిర్వహణతో పాటు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న సిలబస్ పై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరిగింది. టేక్ కేర్ వ్యవస్థను ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలు, అటెండెన్స్ బాధ్యతలను అప్పగించడం జరిగింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ కాలేజీల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది.

# బిజెపి రాష్ట్ర కార్యాలయం లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణ కార్యశాల

అంబేద్కర్ ని అవమానించి, రాజ్యాంగానికి గౌరవం ఇవ్వని కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలి.... ఎంపీ డికె అరుణ

అంబేద్కర్ ఆలోచన లను ఒక సంకల్పం గా భావించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి





విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయం లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణ కార్యశాల జరిగింది. కార్యక్రమానికిముఖ్య అతిథి గా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, లోక్ సభ ఎంపీ డికె. అరుణ పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎం పి దగ్గుబాటి పురంధేశ్వరి సభకు అధ్యక్షత వహించారు. , బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ,ఆర్ డివిల్సన్ , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ ఈనెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించాం. ఆయన స్ఫూర్తి తో బూత్ లెవల్ లో కార్యక్రమాలు చేపట్టాం. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ కృషి చేశారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం ఆయన లక్ష్యం. అదే ఆదర్శంగా బిజెపి పార్టీ ప్రజల కోసం పని చేస్తుంది. 2014 లో బిజెపి పై విష ప్రచారం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని దుష్ప్రచారం చేశారు. నిజానికి అంబేద్కర్ కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బిజెపి నే

ఆయన్ను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసు. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటు లోచిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్ గా , ఆయన నివాసాన్ని బిజెపి అభివృద్ధి చేసింది. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువసార్లు సవరణలు జరిగాయి. వారి ఓటు బ్యాంకు దృష్టి లో ఉంచుకుని స్వార్థం తో చేశారు. బిజెపి 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవేనని అన్నారు.

సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను మోడీ తీసుకున్నారు. ముస్లిం లకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డికె శివకుమార్ చెప్పడం సరికాదు. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న నేను ప్రధాని గా అయ్యా నని మోడీ చెప్పారు. ఈ అంశాల ను ప్రజలకు వివరించేందుకు మా సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు.

ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలు 13 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు నిర్వహించాలని బీజేపీ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీ పై అనేక ఆరోపణలు చేసింది. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని అబద్ధపు ప్రచారాలు చేసిన వాటిని ప్రజలు తిప్పి కొట్టారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఎన్నో సార్లు అవమానపరిచారు. అంబేద్కర్ ఆశయాలకి తూట్లు పొడిచిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ అని ప్రజలందరు గమనించారని అన్నారు. ప్రజా హితం, దేశ హితం కోసం బీజేపీ రాజ్యాంగ సవరణలు జరిగాయి. కాంగ్రెస్ మాత్రం ప్రజల్లోకి అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్న వాటిని ప్రజలు తిప్పికొడుతున్నారు. లోకసభ ఎన్నికల్లో అంబేద్కర్ పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ ఓడించారు. అలాగే నెహ్రూ సైతం అంబేద్కర్ ని ఓడించాలని పిలుపు నిచ్చారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తి లక్ష్యంతో బీజేపీ పని చేస్తుంది. అంబేద్కర్ ఆశయాలని, స్ఫూర్తి ని ప్రతి గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.

# ముఖ్యమంత్రితో భేటీ అయిన చమర్తి జగన్మోహన్ రాజు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి రాజంపేట పై సమస్యల వినతి,,

రాజంపేట అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తా,,,

కలసికట్టుగా పనిచేయండి తెలుగు తమ్ముళ్లకు అండగా ఉంటా.

ముఖ్య నాయకులతో ఆత్మీయంగా మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,,,



రాజంపేట ఒంటిమిట్ట మండలం.రాజంపేట నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్కరించడమే కాకుండా, అభివృద్ధికి పెద్దపీట వేస్తానని, కలిసికట్టుగా పనిచేసి 2029 ఎన్నికలలో రాజంపేటలో టిడిపి జెండా ఎగరవేసేలా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట నియోజకవర్గ నాయకులకు సూచించారు. శనివారం ఒంటిమిట్టలో ముఖ్యమంత్రిని రాజంపేట టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్వయంగా చమర్తి జగన్మోహన్ రాజు చెబుతున్న అన్ని విషయాలను శ్రద్ధగా విని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, కష్టపడే ప్రతి నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందని, రాజంపేటలో తెలుగు తమ్ముళ్లు ఐక్యంగా పని చేసి రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ , రాజంపేట తెలుగు తమ్ముళ్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్న చమర్తి జగన్మోహన్ రాజును ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో టిడిపి జెండా రెపరెపలాడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# యూపీఐ చెల్లింపులకు తికమక..

# నిలచిపోయిన సేవలు..అల్లాడిపోయిన జనం

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లో శనివారం టెక్నికల్ ప్రాబ్లం రావడంతో డిజిటల్ పేమెంట్స్ నిలిచిపోయాయి. భారతదేశంలో చాలా మంది వినియోగదారులు డిజిటల్ చెల్లింపులకు వీలుకావడం లేదని రిపోర్ట్ చేస్తున్నారు. పేటీఎం, ఫోన్ పే , గూగుల్ పే డిజిటల్ పేమెంట్ యాప్‌లు పనిచేయడం లేదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో యూపీఐ చెల్లింపులలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తోందిమధ్యాహ్నం 12 గంటల సమయానికి సమస్య మరింత పెరిగింది. ఆ సమయంలో ఏకంగా 1200 మంది యూపీఐ చెల్లింపులపై రిపోర్ట్ చేశారు. 66 శాతం యూజర్లకు పేమెంట్ చేసే సమయంలో సమస్య తలెత్తినట్లు పేర్కొన్నారు. మరో 34 శాతం మంది యూజర్లకు ఫండ్ ట్రాన్స్‌ఫర్ కావడం లేదని రిపోర్ట్ చేశారు. ఇటీవల మార్చి నెలాఖరులలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ ఉన్న యూపీఐ వినియోగదారుల టెక్నికల్ ప్రాబ్లమ్ తో పేమెంట్స్ చేయలేకపోయారని తెలిసిందే.షాపింగ్ మాల్స్, బిల్ పేమెంట్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఇలా ఏదైనా సరే.. టెక్నికల్ ప్రాబ్లమ్ కారణంగా యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్లు విపరీతంగా పోస్టులు పెడుతున్నారు. వీకెండ్ కదా అని షాపింగ్ కు వెళ్లి పేమెంట్స్ అవ్వక, ఇటు జేబులో నగదు లేక ఇబ్బందులు పడుతున్నట్లు యూపీఐ యూజర్లు రిపోర్ట్ చేస్తున్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో పనిచేసే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన తక్షణ చెల్లింపు వ్యవస్థను యూపీఐగా చెప్పవచ్చు. దీని ద్వారా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే లాంటి డిజిటల్ పేమెంట్ యాప్‌ల ద్వారా ఎలాంటి ఛార్జీలు లేకుండా మొబైల్ నెంబర్‌కు, బ్యాంకు ఖాతాలకు క్షణాల్లో నగదు బదిలీ చేయవచ్చు. షాపింగ్ మాల్స్, చిన్న షాపులలో, ఎలాంటి కొనుగోళ్లు చేయాలన్నా యూపీఐ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే యూపీఐ ఎందుకు డౌన్ అయిందనే దానిపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు., యూపీఐ ప్లాట్‌ఫాంల నుంచి అధికారిక ప్రకటన కూడా రాలేదు. దాంతో నగదు చెల్లింపుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మనీ ట్రాన్స్‌ఫర్ బదులు నగదు ప్రత్యామ్నాయ చెల్లింపులకు నగదు అందుబాటులో ఉంచుకోవాలని వినియోగదారులకు సూచించారు.

# ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలే టాప్

విజయవాడ, ఏప్రిల్ 12 ఏపీలో ఇంటర్ బోర్డ్ ఎగ్జామ్ ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించారు. ఇంటర్ సెకండియర్ లో 83 శాతం మంది పాస్ కాగా, ఫస్టియర్ పరీక్షలలో 70 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇదే సమయంలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలపై అప్‌డేట్ ఇచ్చారు. మే 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశ చెందవద్దని, వచ్చే నెలలో నిర్వహించనున్న సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ధైర్యంగా ఉండాలని, స్కోర్ చేయడానికి మళ్లీ ప్రిపేర్ అయి మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు.

ఏపీలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించారు. ఇంటర్ బోర్డ్ ఎగ్జామ్స్ ఫలితాలలో గత 10 పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు కావడంపై మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఫస్టియర్ లో 70% విద్యార్థులు శాతం పాస్ కాగా, రెండో సంవత్సరంలో 83% మంది ఉత్తీర్ణత సాధించారు.

ఫస్టియర్ పాస్ పర్సంటేజీ..

4,87,295 మంది ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు హాజరుకాగా, 3,42,979 మంది పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్‌లో 38,553 మంది పరీక్షలకు హాజరుకాగా, వీరిలో 23,991 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఓవరాల్ గా చూస్తే 70 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఒకేషనల్ లో అయితే 62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

సెకండియర్ పాస్ పర్సంటేజీ..

ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 83 శాతం పాస్ అయ్యారు. సెకండియర్ లో 4,22,030 మంది విద్యార్థులు ఎగ్జామ్ హాజరుకాగా, 3,51,521 మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 33,289 మంది పరీక్ష రాయగా, 25,707 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విద్యార్థులలో 77 శాతం పాస్ అయ్యారని మంత్రి లోకేష్ వెల్లడించారు.

ఫస్టియర్‌లో అమ్మాయిలు 75 శాతం పాస్ కాగా, బాలురు 66 శాతం పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్ లో అయితే అమ్మాయిలు 71 శాతం పాస్ కాగా, బాలురు 50 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సెకండియర్ లో అమ్మాయిలు 86 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 80 శాతం పాసయ్యారు. ఒకేషనల్ లో అమ్మాయిలు 84 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 67 శాతం ఉత్తీర్ణత సాధించారు

# ప్రైవేటుకు దీటుగా.... ప్రభుత్వ కాలేజీలు

విజయవాడ, ఏప్రిల్ 12 ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు ధీటుగా తీర్చిదిద్దుతామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లలో ఎన్నడూలేని విధంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో గత పదేళ్ల కంటే రికార్డు స్థాయిలో ఈ ఏడాది అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షల్లో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో అత్యధికంగా 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు మొత్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు చూసుకుంటే గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో రికార్డు స్థాయిలో అత్యధికగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాల పరంగా చూసుకుంటే ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 34శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 55శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ గత పదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విషయానికి వస్తే ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది.

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. ఫలితంగా రికార్డు స్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వైసీపీ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ రద్దు చేసింది. నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం జరిగింది. ఐదేళ్ల తర్వాత 2024 ఏడాదిలో 217 మంది ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. 2024 ఏడాది అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్ మెంట్ చేయడం జరిగింది. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించడంతో పాటు విశ్లేషించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచడం జరిగింది. వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించి వెనుకబడిన విద్యార్థులను కేటగిరీలుగా విభజించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించి వారికి వెన్నుదన్నుగా నిలవడం జరిగింది. మూడు పేరెంట్ టీచర్ మీటింగ్ ల నిర్వహణతో పాటు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న సిలబస్ పై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరిగింది. టేక్ కేర్ వ్యవస్థను ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలు, అటెండెన్స్ బాధ్యతలను అప్పగించడం జరిగింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ కాలేజీల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణణ శాతం గణనీయంగా పెరిగింది.

# విజయశాంతికి బెదిరింపు కాల్స్

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 12** తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. సుదీర్ఘకాలం తరువాత ప్రజాప్రతినిధి అయ్యానని ఆమె హ్యాపీగా ఉన్న సమయంలో వారికి బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అది కూడా ఇటీవల ఆమె అధికార పార్టీ నుంచి ఎమ్మెల్సీ అయ్యారు. ఈ క్రమంలో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చంద్ర కిరణ్ రెడ్డి అనే వ్యక్తి నాలుగేళ్ల కిందట తమను సంప్రదించాడని, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేట్ అని పరిచయం చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతికి సంబంధించిన సోషల్ మీడియా అకౌంట్లు హ్యాండిల్ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ క్రమంలో కంటెంట్ క్రియేటర్ చంద్ర కిరణ్ రెడ్డి తమతో కలిసి పనిచేస్తూ సొంతంగా వ్యాపారాలు చేసుకున్నాడు. తమ పేరును వాడుకొని బిజినెస్ చేస్తున్నాడు అని గుర్తించి అతడి సేవలు ముగించాను. బిజెపిలో ఉన్న సమయంలో అతడు మమ్మల్ని కలిశాడు. అతడికి అవకాశం ఇచ్చినందుకు సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నాలు చేశాడు. నా పేరు చెప్పుకొని ఎంతో లబ్ధి పొందాడు. ఆ తర్వాత మేము బిజెపి నుంచి బయటకు వచ్చాము. తాము ఇంకా బకాయి ఉన్నామని, పెండింగ్లో ఉన్నవి చెల్లించాలని ఆ సమయంలో చంద్ర కిరణ్ రెడ్డి నుంచి మెసేజ్ వచ్చింది.మావద్ద ఏ బకాయిలు లేవని క్లియర్ గా చెప్పాం. పెండింగ్ బకాయిలు తీర్చకుంటే శత్రువులు అవుతారు, మిమ్మల్ని బజారుకీడుస్తా. మీ సంగతి చూస్తా అని ఏప్రిల్ ఆరో తేదీన బెదిరింపు మెసేజ్ పంపాడు. ఏదో పొరపాటున చేశాడనుకుంటే, అతని ఉద్దేశం అది కాదని మెసేజ్లను చూస్తే అర్థమవుతుంది. మా మీద బెదిరింపులకు పాల్పడుతున్న అతడి పై చర్యలు తీసుకోవాలి' అని విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ బంజారా హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు

## తాడ్ బంద్ దేవాలయంలో ఏర్పాట్లు పరిశీలించిన సీపీ

**ప్రజాబలం ప్రతినిధి**సికింద్రాబాద్ సీపీ సివి అనంద్ సికింద్రాబాద్ లోని తాడ్బంద్ హనుమాన్ దేవాలయానికి చేరుకున్నారు. అక్కడి ఏర్పాట్లను, బందోబస్తును పర్యవేక్షించారు. భక్తులకు, శోభాయాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడ్ల ఏర్పాట్లలో, క్యూ లైన్ లను కంట్రోల్ లో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆలయ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం

మేడ్చల్ అల్వాల్ సర్కిల్ జనప్రియ ప్రాంతంలో రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తూ నిధులు కూడా కేటాయించడంపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అర్.వో.బి అనుమతులు తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అహర్నిశలు కృషి చేశారని కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ పలువురు టిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో రోచిష్మతికి సిల్వర్ మెడల్

మంగళగిరి: గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన బిత్రా రోచిష్మతి మణిపూర్‌లో జరుగుతున్న బాలికల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో నేషనల్ లెవెల్ లో సిల్వర్ మెడల్ సాధించింది. పదవ తరగతి చదువుతున్న రోచిష్మతి నేషనల్ స్కూల్ గేమ్స్ ఛాపింయన్ షిప్ 2024-25 పోటీలలో ఈ మెడల్ గెలుచుకుంది. రోచిష్మతిని పలువురు అభినందించారు.

# పంపు అఫరేటర్స్ కు ప్రమోషన్ పత్రాలు అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 12:** మందమర్రి ఏరియాలో వాల్వ్ ఆపరేటర్స్ గా ప్రమోషన్ పొందిన కార్మికులకు ప్రమోషన్ పత్రాలు అందజేశారు. శనివారం సివిల్ డిపార్ట్మెంట్ మందమర్రి ఏరియా డి వై యస్ ఈ జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డి వై యస్ ఈ జయప్రకాష్ మాట్లాడుతూ ప్రమోషన్ పొందిన అపరేటర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచిన తర్వాత వెనువెంటనే డిపార్ట్మెంట్ లో ఉన్న సమస్య లను ఒక్కోక్కోటిగా పరిష్కరిస్తున్నామన్నారు. దానిలో భాగంగా 2023 వ సంవత్సరంలో రెగ్యులర్ ప్రమోషన్ లో భాగంగా 13 మంది వాల్ ఆపరేటర్స్ కు 3 పంప్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్న ఉండగా, గత ఏడాది యాక్టింగ్ మాస్టర్ ల కొరత తో 5 వాల్ ఆపరేటర్ మరియు 1 పంప్ ఆపరేటర్ పోస్టులకు సెప్టెంబర్ లో ప్రమోషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మిగిలిన బ్యాక్ లాగ్ ప్రమోషన్ లను ఇప్పించాల్సిందిగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి ఆధ్వర్యంలో గత ఫిబ్రవరి నెల లోనే జీ యం, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ కి సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మందమర్రి ఏరియా ఎస్ ఈ రామ్ నాయక్ కి వినతిపత్రం సమర్పించామన్నారు.దాని ఫలితంగానే శనివారం 8మంది వాల్ ఆపరేటర్స్ కు ఒక పంప్ ఆపరేటర్ కు ప్రమోషన్ లు ఇప్పించడం జరిగిందన్నారు. కేవలం 6 నెలల వ్యవధి లో రెండు సార్లు వాల్ ఆపరేటర్ మరియు పంప్ ఆపరేటర్ ప్రమోషన్ లు ఇప్పించడం జరిగిందన్నారు. దీంతో పాటు డిపార్ట్మెంట్ లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేసి సాధించి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కార్మిక పక్షపాతిగా ఉంటుందని నిరూపించామని అన్నారు. సివిల్ డిపార్ట్మెంట్ సోదరులకు ఎన్ -1, ఎన్/2 విధానం నుంచి మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించి కార్మిక వాడల కు నీటి సరఫరా కొరత లేకుండా చేయాలని ఏఐటీయూసీ తరుపున విజ్ఞప్తి చేశారు. ప్రమోషన్ పొందిన కార్మిక సోదరులు సేవా భావంతో పనిచేసి సివిల్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి వై యస్ ఈ జయప్రకాష్, సూపర్వైజర్ జెట్టి రాకేష్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్, నాయకులు బండి సదానందం, యం డి సమియుద్దీన్ , వీరవేణ రాజయ్య , మోతే నరేష్ సీనియర్ పంప్ వాల్ ఆపరేటర్లు పాల్గొన్నారు

## భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బానోతు రాములు అనారోగ్యంతో శనివారం తెల్లారి జామున మరణించడం జరిగింది. వారి భౌతిక కాయానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పూలమాలదేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామని భరోసా కల్పించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన సతీమణితో కూడి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టి కోటికి పైగా మొక్కలు నాటించి ఎందరికో మార్గదర్శకులు అయ్యారు. వారు మన ప్రాంత వాసి అయినప్పటికీ. వారి పేరు ఖండాంత రాలలో వ్యాపించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఎవరైనా కాలాగర్భంలో కలిసిపోవడమే కానీ నిరంతరం ప్రకృతినే ప్రేమిస్తూ, తద్వారా మానవ మనుగడ ను కాపాడుతూ చివరకు ఆ ప్రకృతిలోనే కలిసిపోయిన మహానుభావుడు వన జీవి రామయ్య అని తెలిపారు ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, సోమన్న పోయిన మల్లికార్జున్, నాగండ్ల జగ్గయ్య, అంబడిపూడి చిన్న వెంకటేశ్వర్లు ధనియాకుల రామన్న, బొగ్గారపు రామచంద్రయ్య, సేలం పుల్లయ్య బానోత్ భీముడు బానోత్ చందు,బానోత్ గోరియా బానోతు నాగులు భానోత్ బాసు,బానోతు రాము దేరంగుల తిరుపయ్య రాయల నాగ శంకర్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి



**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఖమ్మం విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో %ాజు% ఈ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో బాపు మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతిని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో %ాజు% మాట్లాడుతూ దేశానికి అక్షర జ్ఞానం బోధించిన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిబాపూలే అని ,అనగారిన జీవులను వెనుకబడిన బ్రతుకులను జాగృతం చేసిన మానవత విలువలలో త్యాగి అని, పూలే భారతదేశంలో మూడు వేల ఐదు వందల సంవత్సరాలుగా మానవ హక్కులకై విద్యకు ఆస్తికి ఆత్మగౌరవానికి దూరంగా ఉంచబడి, ము క్కలు చెక్కలుగా ఉన్న అసమాన వ్యవస్థపై



మొట్టమొదటిసారిగా తిరుగుబాటు చేసిన గొప్ప సామాజిక పితామహుడని వారు కొనియాడారు మహాత్మ జ్యోతిబాపూలే ఫుల్ మాలి అనే బిసి కులంలో జన్మించారు ఆయన జీవితమంతా సమాజంలోని అట్టడుగు జాతుల కొరకు పోరాడారని 1848వ సంవత్సరంలో తనకు 21 సంవత్సరాల వయసులో అంటరాని ఆధిపత్యంపై పోరాడిన మహా నాయకుడని వారు కొనియాడారు . దోపిడి పీడనలకు ఘోరీ కట్టడానికి వజ్రం లాంటి గ్రంథాలను అందించడమే కాక అనేక హక్కులు కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపిన మహాయోధుడని వారి కొనీయాడారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ చిన్న బాబురావు. స్ ఏ ఓ.జి శ్రీధర్ .ఏ.వో .మురళి, ఎం. ప్రసాద్,ఏ డి ఈ.ఖాదర్ బాబా పిఓ తిరుపతి పలువురు ఇంజనీర్లు, అకౌంట్స్ ఆఫీసర్లు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# అన్నాడీఎంకేతో కలిసి బీజేపీ పోటీ

చెన్నై, ఏప్రిల్ 12 తమిళనాడు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉండగానే పూర్తి స్థాయి ఎన్నికల వాతావరణ ఆ రాష్ట్రంలో ఏర్పడింది. అన్నాడీఎంకే మళ్లీ ఎన్డీఏలో చేరింది. గత ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై దూకుడుగా వెళ్లడంతో అన్నాడీఎంకే దూరం అయింది. ఇప్పుడు మళ్లీ అన్నామలైను తప్పించి అన్నాడీఎంకేను ఎన్డీఏలోకి బీజేపీ ఆహ్వానించింది. . పళనిస్వామితో చర్చల అనంతరం అమిత్ షా పొత్తు విషయాన్ని ప్రకటించారు. తమ కూటమి సీఎం అభ్యర్థిగా పళని స్వామి ఉంటారని తెలిపారు. పొత్తులకు ఎలాంటి షరతులు లేవన్నారు. ఈ పొత్తుకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా నైనార్ నాగేంద్ర అనే నేతను ఎంపిక చేసినట్లుగా అమిత్ షా ట్వీట్ చేశారు. నైనార్ నాగేంద్రన్ ఒక్కరే నామినేషన్ వేశారని ఆయననే తమిళనాడు అధ్యక్షుడిగా నియమించబోతున్నట్లుగా చెప్పారు. ఈ నైనార్ నాగేంద్రన్ అన్నాడీఎంకే పార్టీకి చెందిన సీనియర్ నేత. జయలలిత అన్నాడీఎంకేలో ఉన్నప్పుడు ఆమెకు నమ్మకస్తురాలిగా కీలక నేతగా ఉన్నారు. తిరునల్వేలిలో బలమైన నేతగా ఎదిగారు. 2001-2006 మధ్య జయలలిత, ఓ. పన్నీర్ సెల్వం నేతృత్వంలోని ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. జయలలిత మరణం తర్వాత బీజేపీలో చేరారు. వెంటనే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తిరునెల్వేలి నుండి అన్నాడీఎంకే మద్దతుతో గెలిచారు. ప్రస్తుతం బీజేపీ శాసనసభ్యుల నాయకుడిగా ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులు ఉండాలంటే అన్నామలై బీజేపీ అధ్యక్షుడిగా ఉంటే సాధ్యం కాదని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి స్పష్టం చేయడంతో హడావుడికి ఆయనను తప్పించింది బీజేపీ హైకమాండ్. అన్నాడీఎంకే, విజయ్ టీవీకే పార్టీల మధ్య పొత్తును పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరిగింది. అయితే పళనిస్వామికి సీఎం పోస్టు ఇవ్వాలన్న ప్రతిపాదన రావడంతో విజయ్ ఆసక్తి చూపలేదు. అదే సమయంలో బీజేపీ మళ్లీ అన్నాడీఎంకేను తమ కూటమిలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నించింది. అన్నామలై మాత్రమే అడ్డమని పళని స్వామి చెప్పడంతో ఆ మేరకు ఆయనను తప్పించి మాజీ అన్నాడీఎంకే నేతకు చాన్సిచ్చి.. పొత్తులు ప్రకటించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తమిళనాడులో మూడు కూటముల పోరాటం ఖాయంగా కనిపిస్తోంది.

# మే 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్

విజయవాడ, ఏప్రిల్ 12 అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలపై స్పష్టత ఇచ్చింది. ఏపీ ఇంటర్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు రెండు సెషన్లలో జరుగుతాయని ఇంటర్ బోర్డు తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు అలాగే.. మధ్యాహ్నం 02:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహిస్తారు.ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోసం విద్యార్థులు.. పరీక్ష ఫీజును ఈ నెల 15 నుంచి 22 వరకు చెల్లించవచ్చు.. చెల్లించాలి. ఈ క్రమంలో 12 నుంచి 20 వరకు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఇంటర్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరగనుండగా .. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మే 28 నుంచి జూన్ 1 వరకు జరుగుతాయి.

రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ కోసం..

రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్ ఫీజు (ఎఖఇ మార్చి 2025): ఏప్రిల్ 13, 2025 నుంచి ఏప్రిల్ 22, 2025 వరకుగా అధికారులు తెలిపారు.

నిరాశ చెందొద్దు.. నారా లోకేష్

పరీక్షా ఫలితాల విడుదల అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశ చెందవద్దని, వచ్చే నెలలో నిర్వహించనున్న సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ధైర్యంగా ఉండాలని, స్కోర్ చేయడానికి మళ్లీ ప్రిపేర్ అయి మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు.

ఫస్ట్ క్రిష్ణా, లాస్ట్ అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి.. ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ కింది టీవీ9 తెలుగు వెబ్సైట్ లింకు ద్వారా డైరెక్టుగా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. అయితే.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు.. పరీక్షా ఫలితాలను విడుదల చేసిన విద్యా శాఖామంత్రి లోకేష్ .. ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు గత దశాబ్దంలో అత్యధిక పాస్ శాతంతో వెలువడడం గర్వంగా ఉందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం 70శాతం మంది ఉత్తీర్ణత.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 83శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతంతో మొదటి స్థానంలో ఉండగా.. 73 శాతంతో చివరి స్థానంలో అల్లూరి, అనకాపల్లి జిల్లాలు నిలిచాయి..ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల్లో గణనీయమైన వృద్ధి కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2వ సంవత్సరం పాస్ శాతం 69% కి చేరింది.. ఇది గత 10 ఏళ్లలో అత్యధికం. మొదటి సంవత్సరం పాస్ శాతం 47%గా ఉంది.. ఇది గత దశాబ్దంలో రెండవ అత్యధిక శాతం.ఈ విజయం విద్యార్థులు, జూనియర్ లెక్చరర్లు, ప్రతీ ఒక్కరి కృషికి ఉదాహరణ అని లోకేష్ పేర్కొన్నారు. ఈసారి విజయాన్ని సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందొద్దని.. మరింత కృషి చేసి, మరింత బలంగా తిరిగివచ్చేలా ప్రయత్నించండి.. అని సూచించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు కలగాలని కోరుకుంటున్నాను. మీరు నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ, విజయాలను సాధిస్తూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.. అని లోకేష్ పేర్కొన్నారు.కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 26 జిల్లాల్లో మొత్తం 1535 కేంద్రాల్లో జరిగాయి.. దాదాపు 10,58,892 మంది విద్యార్థులు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జరిగిన పరీక్షలకు హాజరయ్యాయి.. పరీక్షలు పూర్తైన కేవలం 20 రోజుల్లోనే మూల్యాంకనం ప్రక్రియ పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా సరిగ్గా ఏప్రిల్ 12వ తేదీన ఫలితాలను విడుదల చేసింది

## ఘనంగా జరిగిన శ్రీ శక్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి 31వ వార్షికోత్సవ సంబరాలు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాదులో ఉన్న ప్రముఖ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ %-% శ్రీ శక్తి బేగంపేట, తమ 31వ వార్షికోత్సవ సంబరాలను ఏప్రిల్ 12న హోటల్ మనోహర్ లో ఘనంగా జరుపుకున్నారు.

ఈ వేడుకకు విశిష్ట అతిథిగా శ్రీ శ్రీకాంత్ వాఖార్కర్ %-% పార్క్ హయత్ హోటల్ జనరల్ మేనేజర్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పర్యాటక, ఆతిథ్య రంగానికి ప్రాధాన్యత పెరుగుతుందని, ఆయా రంగాల్లోని అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. సమయపాలన, అంకిత భావం, పని నిబద్ధత. ఉంటే విజయావకాశాలు వాటి అంతట అవే వస్తాయన్నారు. ఈ సందర్భంగా కళాశాల వార్షిక పత్రికను విడుదల చేశారు. వృత్తి నైపుణ్యాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.




ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి గ్రూప్ చైర్మన్ శ్రీ డి వి మనోహర్ గారు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి సత్యా పింజల గారు, డైరెక్టర్ శ్రీమతి యమునా రంగారావు గారు, కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి అనిత చంద్రన్ గారు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు పరిశ్రమ నిపుణులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సురేష్ హత్యఫోటోగ్రాఫర్ల నిరసన ర్యాలీ

నల్గొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి మణికంఠ కలర్ ల్యాబ్ ఓనర్ గద్దపాటి సురేష్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నకిరేకల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.సురేష్ హత్యకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా ఫోటోషాపులు బంద్ చేసి నిరసన ర్యాలీ చేపట్టామని వారు తెలిపారు. సురేష్ ను హత్య చేసిన నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వ్యవస్థ నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించి శిక్ష పడే విధంగా చూడాలని వారు కోరారు..

# మణికొండ బి.ఆర్.ఎస్ చలో ఓరుగల్లు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 ఏప్రిల్ 2025**తెలంగాణలో భారత (తెలంగాణ) రాష్ట్ర సమితి పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25 వ సంవత్సరములో అడుగు పెడుతున్న శుభ సందర్భముగా 27 ఏప్రిల్ రోజున పార్టీ ఆవిర్భావ రజతోత్సవ దినోత్సవం విషయమై రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డిల నిర్దేశం మేరకు పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో శుక్రవారం 11 న సాయంత్రం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మన్మముగా 27 ఏప్రిల్ రోజున మణికొండ మర్రిచెట్టు కూడలిలో పెద్దఎత్తున పార్టీ జండా కార్యక్రమం జరుపు కోని తదనంతరం ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లు గడ్డపై హనుమకొండ సమీపంలోని ఎలకతూర్తి కూడలిలో పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు కలసి కట్టుగా పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతీ ఒక్క గులాబీదళ సైనికుడు పెద్ద ఎత్తున కదం తొక్కితూ తరలి వెళ్ళడానికి నిర్ణయించడం జరిగినది, ఒకటి రెండు రోజుల్లో పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జి కార్తీక్ రెడ్డి ఆద్వర్యంలో విస్తృత స్థాయి కార్య కర్తల సమావేశం ఏర్పాటు చేసుకొని వివరముగా ఏర్పాట్ల గురించి చర్చ చేయడం జరుగుతుందనీ తెలిపారు.

తదనంతరం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త లందరు గుడ్ ఈవెనింగ్ మణికొండ లో భాగంగా ఫ్రెండ్స్ కాలనీ వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భముగా అక్కడి వారి ఏకాభి ప్రాయంగా వెలిబుచ్చిన విషయం ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా జలమండలి లైన్ మెన్ కాస్తా తిష్ట వేసి ప్రజా సౌకర్యార్థం పనిచేయడం లేదని ఇష్టానుసారం ప్రవర్తిస్తూన్నాడని అందుకు వెంటనే అతన్ని బదిలీ చేయాలని కోరుకున్నారు, అట్లాగే మణికొండ పైప్ లైన్ రోడ్డు నుండి ఫ్రెండ్స్ కాలనీ పార్కు వద్దకు ఉన్న విద్యుత్ శక్తి సరఫరా వైర్లు ఇంటి ముందు చేతులకు తగిలే విధంగా వెళుతున్నవని, ప్రమాదాలు జరుగక ముందే ప్రత్యయముగ బంచ్ కేబుల్ వేసి ప్రజలకు ప్రాణః రక్షణ కల్పించాలని విన్నవించుకున్నారు.

## వ్యర్థాలు పోసే, కష్టాలు తెచ్చే – మణికొండ మునిసిపాలిటీ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 ఏప్రిల్ 2025**గత నెలరోజుల క్రితం ఎక్కడెక్కడీ నుండో వ్యర్థాలు తీసుకొని వచ్చి మణికొండ పరిధి లోని తిరుమల హిల్స్ రోడ్డు నంబర్ 14 కూడలిలో వేయడం జరిగినది, అట్టి వ్యర్థాలతో, మట్టి కుప్పలతో వాహనదారులు, స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని, అయినను సదరు అధికారులు స్పందించకుండా మిన్నకుండి పోతున్నారని ప్రజలు వాపోతున్నారు.

## అంబేద్కర్ జగ్జీవన్ రామ్ ల విగ్రహా ఆవిష్కరణ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 ఏప్రిల్ 2025**మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శివాజి నగర్ కాలనీలో గల అంబేద్కర్ భవనం వద్ద కోడిచెర్ల భారతమ్మ రాములు గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కోడిచెర్ల నరేందర్, దేవేందర్, అఖిల్, నిఖిల్, దేవాంశ్ ల ఆద్వర్యంలో, స్థానిక కమిటీ అధ్యక్షుడు రమేశ్ మరియు గౌరవ సభ్యుల నేతృత్వంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది ఈ మంగళకర శు భ సందర్భముగా అతిథులుగా స్థానిక నాయకులు కస్తూరి నరేందర్, నరేందర్ రెడ్డి, సీతారం ధూళిపాళ, యాలాల నరేష్, సంగం కిరణ్, పురుషోత్తం, లక్ష్మి నారాయణ, ముత్యాలు, రవీందర్ రెడ్డి, తాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, కీర్తి లత గౌడ్, జై రామ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, బీరప్ప, రాఘవ రెడ్డి, ప్రభావతి తది తరులు పాల్గొనడం జరిగినది.

## అంబేద్కర్ జయంతి లోగా విగ్రహా ఏర్పాటు పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహం ఏర్పాటు పనులను రేపటిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,ఇందులో భాగంగా విగ్రహ ఏర్పాటు పనులు వేగవంతం చేసి ఈ నెల 14వ తేదీన ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల సంబంధిత పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ కార్మికునికి రావలసిన వేత్తనం ఇప్పించిన –బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..



**కూకట్పల్లి (ప్రజా బలం)ఏప్రిల్ 12 :**కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ పరిధిలోని ట్రాడ్ ఐ సెక్యూరిటీ అలియాన్స్ సర్వీసెస్ కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, జితేందర్ కుమార్ సెక్యూరిటీ కార్మికుడు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది.సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ కు రావలసిన గత సంవత్సరం అక్టోబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా ట్రాడ్ ఐ సెక్యూరిటీ ఆలియన్స్ సర్వీస్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను నిర్లక్ష్యం చేస్తూ పంపించేవాడు సెక్యూరిటీ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన ట్రాడ్ ఐ సెక్యూరిటీ అలియాన్స్ సర్వీసెస్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి గత సంవత్సరం అక్టోబర్ నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది.సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి

### భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు

### వివరాలు తెలిపిన పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటేల్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల మిన్పూర్ తాండకు చెందిన రామావత్ రమేష్, తండ్రి లక్ష్మణ్, వయసు 32 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం, కులం ఎస్టి,నిన్న అనగా,11 ఏప్రిల్,శుక్రవారం సాయంత్రం 7, గంటల సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు తర్వాత చాలా సేపటి వరకు ఇంటికి తిరిగి రానందున, తన కుటుంబ సభ్యులు గ్రామం మొత్తం వెతకగా ఎక్కడ కనపడని పక్షంలో, పొలానికి నీళ్లు పెట్టడానికి ఏమైనా వెళ్ళాడేమోఅని భావించి పొలం వైపు వెతికగా, రమేష్ వాళ్ల పెదనాన్న అయిన మాన్సింగ్ పొలం వద్ద కరెంటు వైర్ తెగి కింద పడిన విషయం తెలియక, కరెంటు వైర్ కాలికి తాకి, రెండు కాళ్లకు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే వరి పొలం ఓరంపైన స్పృహ లేకుండా పడి ఉండి చనిపోయి ఉన్నాడు ఈ విషయం తెలుసుకొని రమేష్ భార్య రామవతులత, దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ తెలియజేశారు.

# అధిక సాంద్రత పద్ధతి పత్తి పంటపై రైతులకు శిక్షణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 12, (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, అందోల్ మండల పరిధిలో గల అల్మాయిపేట గ్రామంలో ఏరువాక కేంద్రం, సంగుపేట్, వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి పంటలపై శిక్షణ కార్యక్రమం రైతులతో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త, (కోఆర్డినేటర్ ) రాహుల్ విశ్వకర్మ,మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో వేసిన పత్తి పంట గురించి రైతులతో మాట్లాడుతూ, సాధారణ పత్తి సాగు కంటే ఈ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే, మేలైన దిగుబడి, మొక్కల సంఖ్య పెరిగి, అనగా ఎకరాకు 22.222, లేదా25.000, మొక్కలు వస్తాయి,తక్కువ పంట కాలం వల్ల, ఒకేసారి పూత కాయలు రావడం వలన, అంట అధిక దిగుబడులతో రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు, పత్తి పంట గులాబీ రంగు కాయ తోలుసు, పురుగు భారీ నుండి తప్పించుకొని, నికర ఆదాయమును పొందవచ్చు అని తెలిపారు, కృషి విజ్ఞాన కేంద్రం తునికి నుండి వచ్చిన శాస్త్రవేత్తలు, పి,కుమార్, ఎన్,ప్రతాపరెడ్డి, ఈ పద్ధతి ద్వారా సాగు చేయడం వలన పూత కాతా బాగా వచ్చి దిగుబడి పెరుగుతుందని అన్నారు, అలాగే అధిక సాంద్రత పద్ధతిలో రైతులు, మొదటి పంట పూర్తి కాగానే, రెండవ పంట కాలానికి విత్తు కోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు, యాసంగిలో వరిలో మెడవిడుపు తెగుళ్లు వాటి గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి,శ్రీహరి, మండల పంచాయతీ అధికారి, పి సోమనారాయణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నిస్సార్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారి, లక్ష్మీకాంత్, ఏటువాక కేంద్రం వైపే 2, రేఖా మనోజ్, వై ఫై 1,, శ్రీకాంత్ గ్రామ రైతులు పాల్గొన్నారు...

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

సంగారెడ్డి జిల్లాలో విద్యుత్ షాక్ తో గిరిజన యువరైతు రామావత్ రమేష్ (35) మృతి చెందాడు.పుల్కల్ మండలం మిన్పూర్ తండాలో రెండు రోజుల క్రితం గాలి దుమారానికి విద్యుత్ వేర్లు తెగిపడ్డాయి.స్థానిక రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో లైన్ ఆఫ్ చేశామని త్వరలోనే పునరుద్దరిస్తామని చెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారు.అధికారులు లైన్ కట్ చేశామని చెప్పడంతో పొలం వద్దకు వెళ్ళిన రైతు రమావత్ రమేష్ తెగిపడ్డ తీగ కరెంట్ షాక్ తగిలి తన పొలంలోనే అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే యువరైతు రామావత్ రమేష్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## అందోల్ మండలం నూతన తాసిల్దారిగా ఉమాశంకర్

### తాసిల్దార్ ను సన్మానించిన మీడియా మిత్రులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 12, (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా,సిర్గాపూర్ మండలం నుంచి బదిలీపై వచ్చి అందోల్ మండల్ నూతన తాసిల్దార్ గా ఉమాశంకర్ బాధ్యతలు చేపట్టారు అంతకుముందు ఆందోల్ తాసిల్దారుగా పనిచేసిన విష్ణు సాగర్, మానూర్ మండలానికి బదిలీపై వెళ్లారు, సిర్గాపూర్ లో పనిచేసిన తహసిల్దార్ ఉమాశంకర్ అందోల్ లో బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన మాట్లాడుతూ, అందోల్ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు, అలాగే ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు, నూతన తహసీల్ధారుగా నియమితులైన ఉమాశంకర్ ను విలేకరులు చార్మినార్ ఎక్స్ప్రెస్ చీఫ్ బ్యూరో మరియు ఈవి 9,, న్యూస్ స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్, నవభారత్ స్టేట్ బ్యూరో రవికుమార్ సన్మానించారు తదితరులు కలిసి నూతన తాసిల్దార్ ను సన్మానించారు...

## కూకట్పల్లి నియోజకవర్గ సమస్యలపై ఈటెల రాజేందర్ కు వినతి పత్రాన్ని అందించిన.. ఎమ్మెల్యే మాధవరం



**కూకట్పల్లి (ప్రజా బలం)ఏప్రిల్ 12** :కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ కార్పొరేటర్లు తో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేంద్రని కలిసి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు.ఇందులో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రైల్వే లైన్లు, రోడ్లుకు సంబంధించి సమస్యలు పరిష్కరించి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు.. ముఖ్యంగా అల్లాపూర్ లోని యూసఫ్ నగర్ స్మశాన వాటిక నుంచి గాయత్రీ నగర్ వరకురైల్వే అండర్పాస్ లైన్ అలాగే మూసాపేట్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు లింకు రోడ్డు పునరుద్ధరించి దాని నిర్మాణానికి సంబంధించి గుడ్ షెడ్ రోడ్డు రోడ్ నుంచి గ్లాస్ ఫ్యాక్టరీ వరకు రైల్వే అండర్ పాస్ నిర్మాణం చేపట్టే విధంగా అలాగే నియోజకవర్గంలో డ్రైనేజ్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం ఇతర మౌలిక సదుపాయాల కొరకు నిధులు కేటాయించాలని కోరారు దీనికి ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్,మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ నాయకులు అంబటి శ్రీనివాస్ ,సత్యం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు బట్టర్ మిల్క్, అరటి పండ్లు, మినరల్ వాటర్ అందజేత.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.





**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** శనివారం రోజున హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వేములవాడ లోని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, దాతల సహకారంతో సంకట వీర విమోచన భక్త వీరాంజనేయ స్వామి జాతర సందర్భంగా అగ్రహారానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన హనుమాన్ భక్తులకు బట్టర్ మిల్క్, అరటి పండ్లు, మరియు చల్లని మినరల్ వాటర్ అందజేయడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పాల్గొని బట్టర్ మిల్క్, అరటి పండ్లు, మరియు మినరల్ వాటర్ బాటిల్లను వితరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, వద్ద్యాల వేణు, పాత సంతోష్, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్, చిన్నారులు పాత సహస్ర, ఋషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వంగ సుందరంగా తాడ్ బన్ హనుమాన్ ఆలయం

సికింద్రాబాద్.. హనుమాన్ జయంతి పురస్కరించుకొని తాడ్ బండ్ హనుమాన్ దేవాలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రత్యేక పూజలు అభిషేకాలు హనుమాన్ చాలీసా పారాయణాలతో తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఆంజనేయ స్వామి దర్శనం నిమిత్తం భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.. ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగుతుంది. ఆలయ పరిసర ప్రాంతాలలో రామలక్ష్మణుల సమేత హనుమంతుడి విశేష అలంకరణ తో పాటు విద్యుత్ దీపాల వెలుగులు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. రకరకాల సెట్టింగులతో కూడిన విద్యుత్ దీపాల కాంతులతో తాడ్బండ్ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం మెరిసిపోతోంది.. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ నిర్వహణ అధికారి అంబుజ ఆధ్వర్యంలో అన్ని విధాలా వసతులు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు తో పాటు స్వామివారి దర్శనం కలిగే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నారు.

## హనుమాజీపేట నక్క వాగు నూతన బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం.

### వేములవాడ మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పట్టుదల, ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి. హర్షం వ్యక్తం చేస్తున్న 3 మండలాల ప్రజలు.





**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో నక్క వాగు పై నూతనంగా నిర్మించిన బ్రిడ్జి పై వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పట్టుదలతో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నుంచి ప్రొసీడింగ్ మంజూరు చేయించగా, గత సంవత్సరం బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమైనాయి.16 నెలల క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేసి శనివారం రోజు నుండి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం బ్రిడ్జి ఇరువైపులా అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకలను నూతన బ్రిడ్జి పైనుంచి వెళ్లేందుకు అనుమతించడంతో స్థానిక ప్రాంత ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజులలోనే బ్రిడ్జి నిర్మాణానికి రంగులు వేసి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులకు వేములవాడ, కోనరావుపేట, నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా, స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎంతో పురాతన ఆలయం ఉండటం, మన ప్రాంత ప్రజల అదృష్టం అని అన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన స్వామివారిని వేడుకున్నారు.

## రాజన్న ఆలయంలో హనుమాన్ భక్తుల సందడి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజున హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా హనుమాన్ మాలాధారణ చేసిన భక్తుల సందడి పెరిగింది. వేకువజాము నుండి హనుమాన్ మాలాధారణ భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్యస్నానలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా వెళ్లి, శివునికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులను చెల్లించుకొని, స్వామివారిని దర్శించుకొని, తమ తమ మొక్కలు చెల్లించుకున్నారు. రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయాలలో కూడా హనుమాన్ భక్తుల తాకిడి పెరిగింది. స్వామి వారి దర్శనానికి సుమారుగా మూడు గంటల సమయం పట్టింది. కొంతమంది హనుమాన్ మాలాధారణ భక్తులు రాజన్నను దర్శించుకొని, అగ్రహారంలోని జోడు ఆంజనేయస్వామిని, మరియు కొండగట్టు లోని హనుమాన్ ఆలయాన్ని దర్శించు కొని, హనుమాన్ మాల విరమణ చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయం నుండి వేములవాడ మీదుగా కొండగట్టు వరకు హనుమాన్ భక్తులు పాదయాత్రగా, ద్విచక్ర వాహనాలలో, ఆటోలలో, కార్లలో తరలి వెళు తుండడంతో ప్రధాన రహదారులు మొత్తం కాషాయ మాయంగా కనబడ్డాయి.



## జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ ల వర్గపోరు పీసీసీకి నివేదిస్తా

### ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గ పోరు పై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 120 ఏళ్ల చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కుటుంబ సభ్యులకే బేధాభిప్రాయాలు ఉంటాయి. మీడియా ఎదుట మాట్లాడుకునే అవకాశం ఇద్దరు నేతలు ఇవ్వద్దు. రేపు హైదరాబాద్ వెళ్లి పీసీసీ దృష్టికి తాజాగా జరిగిన పరిణామాలను తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ. పదేళ్ల రాచరిక పాలనను అంతముందించి ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తల పోరాట ఫలితమే. ఇద్దరి మధ్య సమన్వయం కల్పించేందుకు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కు నివేదిస్తా. మీడియా కసంయమనం పాటించాలి. గోరంతను కోండత చేయవద్దని కోరుతున్నానని అన్నారు. పదవుల కోసం ఫాం హౌజ్ లో కేటీఆర్, హరీష్ రావు తన్నుకున్నారు . వంద ఏళ్ల కాంగ్రెస్ పార్టీ లో స్వేచ్ఛ, స్వాతంత్రం ఎక్కువగా ఉంది. తాజా పరిణామాలను హై కమాండ్ కు నివేదిస్తానని అన్నారు.

# అగ్రహారం అంజన్న ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), శనివారం రోజున హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని శ్రీ జోడు ఆంజనేయ స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

ఘన స్వాగతం పలికిన అంజన్న ఆలయ ఈవో నాగరపు శ్రీనివాస్. వేదొక్త ఆశీర్వచనం అందజేసిన ఆలయ అర్చకులు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు.

ఈ నెల నాలుగో తేదీ నుండి ఆలయంలో స్వామివారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో హనుమాన్ ఆలయం లేని గ్రామాలు లేవు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శనివారం రోజున సాయంత్రం అంగరంగ వైభవంగా రథోత్సవానికి ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. హనుమాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యేగా కాకున్న ప్రతి సంవత్సరం అగ్రహారంలోని అంజన్న ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకునే వాడినని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

అంజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఆలయ అధికారులు, అంజన్న భక్తుల సూచనల మేరకు సమగ్ర కార్యచరణ రూపొందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్న భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముంపు గ్రామాల ప్రజలు ఈనెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి.

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), శ్రీ రాజరాజేశ్వరి జలాశయం,( మిడ్ మానేరు), అనంతగిరి రిజర్వాయర్ కింద ముంపుకు గురైన ( గుర్రం వానిపల్లి, చీర్లవంచ, చింతలఠానా, కొదురుపాక, రుద్రవరం, సంకేపల్లి, ఆరేపల్లి, అనుపురం, కోడి ముంజ, వరద వెల్లి, శభాష్ పల్లి), గ్రామాల ప్రజలు ఈనెల 21వ తేదీల్లోగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.

అనంతగిరి రిజర్వాయర్, మిడ్ మానేరు రిజర్వాయర్ ప్రాజెక్టులకు సంబంధించి ముంపునకు గురి అయిన. గ్రామాలకు చెందిన ప్రజల నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఏప్రిల్ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఆసక్తి%ఉ% అర్హత గల ముంపు గ్రామాల ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం మీ సేవ కేంద్రంలో, జిల్లా వెబ్ సైట్ నందు ధ్రువీకరణ పత్రాలు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటన పేర్కొన్నారు.

## ఘనంగా కూకట్ పల్లి బాగ్ అమీర్ శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం లో హనుమత్ విజయోత్సవం..



కూకట్ పల్లి(ప్రజా బలం) ఏప్రిల్ 12 : హనుమత్ విజయోత్సవం (చిన్న హనుమత్ జయంతి) సందర్భంగా కూకట్ పల్లి బాగ్ అమీర్ శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం లో ఉదయం స్వామి వారికి అభిషేకం, లక్ష తమలపాకుల పూజ,మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం, సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారి వాహనమైన ఒంటెపై ఊరేగింపు కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, ఆలయ ప్రధాన అర్చకులు రమణ పంతులు వారి బృందం, ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ, శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ మెంబర్ జగదీశ్వర్ గౌడ్ వివేకానంద నగర్ 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ, కూకట్ పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గం డివిజన్ లోని పలు ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు భక్తులు, పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ బాలాంజనేయ స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు.

## అచలాపూర్ లో సిసి రోడ్డు, స్మశాన వాటిక ప్రారంభం



ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 12 : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశానుసారం తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామంలో గట్టు మురళీధర్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గారి ఆధ్వర్యంలో బ్రాహ్మణవాడ లో సిసి రోడ్ మరియు స్మశాన వాటిక కు కాంపౌండ్ వాల్ నిర్మించుటకు శంకుస్థాపన చేసినారు ఈ కార్యక్రమంలో తాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్ పి ఆర్ ఏ ఈ విష్ణువర్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి కిష్టా గౌడ్,కొండ శ్రీనివాస్, దాగం పోచయ్య,దాగం పాపయ్య,తిరుపతి గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 12 :మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల దీపక్ నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్న యువకుడిని పట్టుకున్నట్లు మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు.

మందమర్రి పట్టణం దీపక్ నగర్ చెందిన ఒక యువకుడు (16 సంవత్సరాల 8 నెలలు) తన ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీచేయడం జరిగిందన్నారు. ఇంటి వెనకాల తనిఖి చేయగా 12 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని వెంటనే అట్టి మొక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని అట్టి బాలుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు పెంచుతున్నట్లు, అదేవిధంగా తాగుతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ వాళ్ళ కదలికలను చెడు అలవాట్లు గుర్తించాలని సందర్భంగా ఎస్ఐ కోరారు. అలాగే గంజాయి సేవించే వారిపై, గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచార సేకరణలో చురుకుగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అభినందించి రివార్డు అందజేశారు.

# సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 12:మందమర్రి ఏరియాలో ఏప్రిల్ 14 న నిర్వహించే 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అధికారులతో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమర్రి సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని, అదేవిధంగా అంబేద్కర్ జయంతి స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు మరియు సంఘం సభ్యులకు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎస్సీ లైసెన్ ఆఫీసర్ మైత్రేయ బంధు, ఎస్టి లైసెన్ ఆఫీసర్ బాబు, డివైపిఎం ఎం.డి ఆసిఫ్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాయలింగు, సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ సింగరేణి ఎస్సీ మరియు ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్, హరి రామకృష్ణ, కే.తిరుపతి (ఎస్సీ) డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, రవికుమార్ ఎస్టి జనరల్ సెక్రెటరీ, శివ (ఎస్టి) సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, తిరుపతి (ఎస్టి) వైస్ ప్రెసిడెంట్, మరియు ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ మిలటరీ స్కూల్స్ కు ఎంపికైన విద్యార్థులు –అభినందించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 12:రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్స్ భారతదేశంలో కేవలం ఐదు ప్రదేశాలలో (హిమాచల్ ప్రదేశ్ లో చైల్, కర్ణాటకలో బెంగుళూరు, బెల్గాం, రాజస్థాన్ లోని ధోల్పూర్ అజ్మీర్) మాత్రమే ఉన్నాయి. 1925 లో కింగ్ జార్జ్ రాయల్ ఇండియన్ మిలిటరీ స్కూల్ పేరుతో స్థాపించబడి 1966లో మిలిటరీ స్కూల్స్ ఆ తర్వాత 2007లో రాష్ట్రీయ మిలటరీ స్కూల్ గా పేరు మార్చుకుని రూపాంతరం చెందిన ప్రఖ్యాత పాఠశాలలో మందమర్రి పట్టణంలోని లత ఇనిస్టిట్యూట్ ఆఫ్ నవోదయ సైనిక్ పాఠశాల ద్వారా సాధారణ పౌరుల పిల్లలకు కేటాయించిన 30 శాతం సివిలియన్ విభాగంలో గుర్రం ఆకాశ్ పటేల్, బానోతు రితిక రాజ్ లు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ లత్తాశ్రీ లకు జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ లో అర్హత సాధించడానికి చదువులో నిరంతరం కష్టపడి మంచిర్యాల జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా మారుమోగేలా చేశారని స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఆసక్తికరంగా మారిన ఐపీఎల్ ఎడిషన్ 18

హైదరాబాద్, ఏప్రిల్ 12 ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ చాలా ఆసక్తిగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 25 మ్యాచ్ లు ముగిశాయి. ప్రస్తుతం ప్రతి మ్యాచ్ కూడా ప్లే ఆఫ్స్ ని దృష్టిలో పెట్టుకొని జట్లు ఆడుతున్నాయి. దీంతో ప్లే ఆఫ్ బెర్త్ కి చేరడానికి జరిగే ఈ సమరం మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటివరకు ఐపీఎల్ లో కొన్ని జట్లు బాగా ఆడగా.. కొన్ని జట్లు మాత్రం నిరాశపరిచాయి. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కలకత్తా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్లు ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాయి. ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని ఏకైక జట్టు ఢిల్లీ క్యాపిటల్స్.ఈ కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లే ఆఫ్స్ కి చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక గుజరాత్ టైటాన్స్ ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచ్లలో.. నాలుగు మ్యాచ్లలో విజయం సాధించి, ఒక మ్యాచ్ లో ఓడి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. అయితే ఈ ఐపీఎల్ పాయింట్ల పట్టిక ఈ సీజన్ లో వింతగా కదులుతుంది. ఐపీఎల్ లో ఐదు సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లతో పాటు గత సీజన్ రన్నరప్ హైదరాబాద్ చివరి మూడు స్థానాలలో నిలిచాయి. మూడు జట్లు ఐదు మ్యాచ్ ల తర్వాత చెరో నాలుగు ఓటములను చవిచూశాయి.ఈ జట్లు చెరో రెండు పాయింట్లు మాత్రమే కలిగి ఉన్నాయి. ఐపీఎల్ 2025 లో ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే కనీసం ఏడు మ్యాచ్ లు గెలవాలి. ప్రతి జట్టు 14 మ్యాచ్లు ఆడుతుంది. ఇలా చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటికే ఆరు మ్యాచ్లు ఆడింది. కానీ ఒక్క మ్యాచ్ లోనే గెలుపొందింది. అంటే ఈ జట్టు ప్లే ఆఫ్స్ రేసులో ఉండాలంటే మిగతా ఎనిమిది మ్యాచ్లలో తప్పనిసరిగా 6 మ్యాచ్లలో గెలుపొందాలి. కానీ ప్రస్తుతం ఆ జట్టు ఫామ్ చూస్తే అది కష్టమే అనిపిస్తుంది. ఈ నేపథ్యంలో సీఎస్కే ప్లే ఆఫ్స్ ఆశలను ఫ్యాన్స్ వదులుకోవాల్సిందేనేమో.ఇక ఈ సీజన్ లో పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంలో ఉన్న సన్రైజర్స్ హైదరాబాద్ పరిస్థితి కూడా దారుణంగా ఉంది. ఈ జట్టు 5 మ్యాచ్లలో ఒక మ్యాచ్ గెలిచి.. నాలుగు మ్యాచ్ లు ఓడింది. -1.629 నెట్ రన్ రేట్ తో చివరి స్థానంలో కొనసాగుతుంది. ఈ జట్టు ఇంకా 9 మ్యాచ్లు ఆడుతుంది. ఈ నేపథ్యంలో వరుస విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ రేసులో నిలుస్తుందేమో వేచి చూడాలి. ఈ సీజన్ లో ఇప్పటివరకు జరిగిన 25 మ్యాచ్లను బట్టి ప్లే ఆఫ్స్ వెళ్ళేందుకు ఏ జట్టుకు ఎంత అవకాశం ఉందో "క్రిక్ ట్రాకర్" అంచనా వేసింది. దీని ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్ ఒ75%ఉ, గుజరాత్ టైటాన్స్ ఒ74%ఉ, కలకత్తా నైట్ రైడర్స్ ఒ55%ఉ, పంజాబ్ కింగ్స్ ఒ52%ఉ, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఒ50%ఉ, లక్నో సూపర్ జెయింట్స్ ఒ47%ఉ, రాజస్థాన్ రాయల్స్ ఒ26%ఉ, ముంబై ఇండియన్స్ ఒ11%ఉ, చెన్నై సూపర్ కింగ్స్ ఒ6%ఉ, సన్రైజర్స్ హైదరాబాద్ ఒ4%ఉ ఉన్నాయి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com